**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 06-02-2025 | సంపుటి : 11 సంచిక : 31 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

### పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ



ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి5: అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుత న్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానవ ాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ



పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

## నేడు ఎపి కేబినేట్ భేటీ

### బడ్జెట్ సమావేశాలు.పలు సమస్యలపై చర్చ

అమరావతి,ఫిబ్రవరి5: ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సవ ావేశాలతో పాటు పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉ



న్నట్లు తెలుస్తోంది. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కేబినేట్ మీటింగ్‌కు హాజరు అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22-ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు సర్కార్ యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు.

## డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే రూ. 10 కోట్లు ఇస్తా : నారా లోకేశ్

హైదరాబాద్,ఫిబ్రవరి5: ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో ఒక్క క్లిక్ తో 161 సేవల్ని అందించే విధంగా మెటాతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీంతో తొలి విడతలో 161 సేవలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో వీటిని 500 సేవలకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే వాట్సాప్ సేవల పేరుతో కస్టమర్ల డేటా చౌర్యానికి కూటమి ప్రభుత్వం ప్లాన్ చేసిందని విపక్ష వైసీపీ ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో స్పందించారు. వాట్సాప్ లో పౌర సేవల్ని అందుబాటులోకి తెస్తే డేటా చౌర్యం పేరుతో వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మాట్లాడారు. ఎక్కడైనా డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే 10 కోట్లు కానుకగా ఇస్తానని లోకేష్ ప్రకటించారు. అంతే కాదు ఈ మొత్తం ప్రభుత్వం నుంచి కాకుండా తన సొంత డబ్బులు చెక్ రూపంలో ఇస్తానని సవాల్ చేశారు. వాట్సాప్ ద్వారా డేటా చౌర్యం జరుగుతోందన్న ఆరోపణలు నిరూపించాలని వైసీపీ నేతలకు ఆయన ఛాలెంజ్ చేశారు. పెళ్లైన రెండు నెలలకే భర్తకు షాకిచ్చిన కీర్తి సురేష్..! వాట్సాప్ గవర్నెన్స్‌పై కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో నారా లోకేష్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పౌర సేవల్ని అన్ని ప్లాట్ పామ్స్ పై తీసుకురావాలని ఆయన సూచించినట్లు మంత్రి తెలిపారు. అలాగే వైష్ణవ్ సూచన మేరకు త్వరలో డిజీ లాకర్‌లో అన్ని సర్టిఫికెట్లు దాచుకునేలా మరో ఒప్పందం చేసుకోబోతున్నట్లు లోకేష్ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో చాలా ప్రభుత్వాలు వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందించడంపై ఆసక్తి చూపుతున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు గతంలో విపక్ష నేతగా ఉండగా చంద్రబాబును చేయని తప్పుకు 52 రోజులు జైల్లో పెట్టిన వాళ్లు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా తాను తప్పు చేస్తే ఊరుకుంటారా అని లోకేష్ ప్రశ్నించారు.

## మళ్లీ అధికారం ఇక వైసిపిదే

### 30 ఏళ్లపాటు మనకుతిరుగు లేదు

### కార్యకర్తలకు జగన్ భరోసా

అమరావతి,ఫిబ్రవరి5: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు.



ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు.అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిందవచ్చు.. కానీ ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటిగా ప్రజలే గుర్తుకు వచ్చారని.. వారి కోసమే తాను తాపత్రయపడ్డానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వారి కోసమే తన టైం కేటాయించానని.. ప్రజల కోసమే అడుగులు వేశానన్నారు. అయితే ప్రస్తుతం సీఎం చంద్రబాబు.. మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశానన్నారు. అలాగే కార్యకర్తల బాధలను సైతం గమనించానని చెప్పారు. వారి అవస్థలను సైతం చూశానని.. వీళ్ల కోసం అండగా ఉంటాడని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు నడుపుతున్నారన్నారు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కళ్యాణ్

### వైద్యుల సూచన మేరకు విశ్రాంతి

అమరావతి,ఫిబ్రవరి5: ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోచ్చని అధికారులు భావిస్తున్నారు.



పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు. జీవనవిధానంలో మార్పుల వల్ల స్పాండిలైటిస్ సమస్య వస్తుంది. మెడలో వెన్నెముక భాగంలో డిస్కుల మధ్య నరాలు ఉంటాయి. ఈ నరాల మధ్య ఎక్కువ ఒత్తిడి పడటం వల్ల, నరాలు ఒత్తుకోవటం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వస్తుంటుంది. తీవ్రమైన మెడనొప్పితో పాటు తల తిరగడం, తూలి పడిపోతున్నామనే భావన కలుగుతుంది. అంతేకాకుండా వాంతులు రావడం, వికారంగా అనిపించడం, మానసికంగా దిగులుగా ఉంటుంది. ఈ వ్యాధి ఎక్కువ ముదిరితే చేతికి సంబంధించిన కండరాలు కృశించి పోయే అవకాశం ఉంది. దీనివల్ల రక్తసరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. చేతుల్లో స్పర్శ తగ్గడం, ఆందోళన పడటం, బలహీనంగా ఉండటం, తరచూ తలనొప్పితో బాధపడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. క్రమంగా జీవన్మరణ సమస్యగా కూడా మారవచ్చు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్

### పలువురు కేంద్రమంత్రులతో భేటీ

### ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై వివరణ

### రాష్ట్రంలో 20లక్షల ఉదయోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం

### మీడియాతో మాట్లాడుతూ లోకేశ్ వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. దిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించా. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన



కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.. 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తాం అని వివరించారు. ఇకపోతే కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

## దేశరాజధాని ఢిల్లీలో ఓట్ల పండుగ

### అందరూ ఓటేయాలని ప్రధాని మోడీ పిలుపు

### ఆప్ అవినీతిని గుర్తుకు తెచ్చుకోవాలన్న రాహుల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5: దేశ రాజధాని ఢిల్లీలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పండుగలో ప్రజలు పాల్గొనాలని ప్రధాని మోడీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఒకేరోజు బుధవారం ఓటింగ్ జరుగుతోంది. ఈ ప్రజాస్వామ్య పండుగలో ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటును వేయాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న యువతీయువకులకు శుభాకాంక్షలు. ఫస్ట్ ఓట్ దెన్ రీఫ్రెష్‌మెంట్' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఒకే విడతలో జరగనున్న 70 శాసనసభ స్థానాలకు సాయంత్రం ఆరు వరకూ ఓటింగ్ జరగనుంది.ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ భాగస్వాములు కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఓ పక్క స్వచ్ఛమైన రాజకీయాల గురించి మాట్లాడుతూ అతిపెద్ద కుంభకోణం ఎవరు చేశారో ఓటు వేసేటప్పుడు ఢిల్లీ ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా ప్రజల హక్కులు తిరిగి పొందుతారని, రాజ్యాంగం బలోపేతం అయ్యి ఢిల్లీ మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని రాహుల్ అన్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని నిర్మాణ్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం కాంగ్రెస్ నాయకుడు ఓటు వేశారు. 'నా ప్రియమైన ఢిల్లీ సోదర సోదరీమణులారా' అని సంబోదిస్తూ రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఢిల్లీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీరందరూ ఈరోజే వెళ్లి ఓటు వేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

# సంపాదకీయం

గురువారం 06-02-2025

## వ్యవస్థలలో పెరుగుతున్న లేకితనం

లంచం ఇవ్వండయ్యా.. దాని వల్ల కాని పని అంటూ మన దేశంలో ఉండదు..” అతడు సినిమాలో సిబిఐ అధికారి ఆంజనేయ ప్రసాద్ తన సిబ్బందికి చేసే సూచన. ఆ సినిమాలో బ్యాంకులో పని కోసం సిబిఐ అధికారులు లంచాలు ఇస్తారు. అది చూసేందుకు విచిత్రంగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. అది అంత విచిత్రంగా కనిపించదు. ఉదయాన్నే పేపర్ తిరిగేస్తుండగా.. నాక్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ అడ్డదారులు తొక్కింది.. నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపింది.. ఈ విషయం సిబిఐ అధికారులతో తెలియడంతో వారు రంగంలోకి దిగారు” ఇదీ ఆ వార్త సారాంశం. రేటింగ్ కోసం నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపడం ఉత్తరాది రాష్ట్రాలలో యూనివర్సిటీలు చేస్తుంటాయి. దక్షిణాది రాష్ట్రాలలో తెలుగు రాష్ట్రాలు ఇందులో పోటీ పడుతున్నాయి. ఈ యూనివర్సిటీలు నిర్వహించే వారికి రాజకీయ నేపథ్యం ఉండడం.. రాజకీయాలలో వారు ప్రత్యక్ష సంబంధాన్ని కొనసాగించడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.. ప్రభుత్వ భూములను ఆక్రమించడం.. చివరికి చెరువులను సైతం వదిలి పెట్టకపోవడం.. అడ్డగోలుగా భవనాలు నిర్మించి విద్యా వ్యాపారం చేయడం.. ప్రభుత్వాలు కూడా వీరికి సహకరించడంతో.. వ్యవస్థ వీరిని ఏమీ చేయలేకపోతోంది. కేఎల్ యూనివర్సిటీలో జరిగిన ఉదంతం వెలుగులోకి వచ్చింది మాత్రమే.. రాని సంఘటనలు చాలానే ఉన్నాయి. సరైన ప్రమాణాలు పాటించకుండానే యూనివర్సిటీలు నిర్వహిస్తున్న వీరు.. నాక్ అధికారులను మచ్చిక చేసుకోవడానికి ఎన్నో మోసాలు చేస్తున్నారు..గుంటూరు జిల్లా తాడేపల్లి వడ్డేశ్వరంలో కేఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ కొనసాగుతోంది. దీనికి రేటింగ్ కోసం నాక్ అధికారులకు ముడుపులు ఇచ్చారట. నాక్ పరిశీలన బృందానికి బంగారు నాణాలు, నగదు, మొబైల్ ఫోన్లు, లాప్ టాప్ లు లంచం గా ఇచ్చారట. ఈ విషయం సిబిఐ అధికారులకు తెలియడంతో దేశవ్యాప్తంగా 20చోట్ల సోదాలు నిర్వహించింది. గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ. ఏ++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స లర్ ను అరెస్ట్ చేశారు.నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు.గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, లాప్టాప్ లు, సెల్ఫోన్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 37 లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి.నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేందుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.ఈ సోదాలలో 37 లక్షల నగదు, 6 లాప్ టాప్ లు, ఒక ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారట. కే ఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ చెందిన జెపి సారధి వర్మ, కోనేరు రాజా, రామకృష్ణ, నాక్ పరిశీలన కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్, పలువురిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.. ఇలాంటి తప్పుడు రేటింగ్స్ తెచ్చుకొని.. లేనిపోని ప్రచారం చేసి.. విద్యార్థుల దగ్గర కేఎల్ యూనివర్సిటీ లక్షలలో ఫీజులు వసూలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల విద్యా వ్యాపారం కావడంతో..నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపిందని.. సిబిఐ తన అభియోగ పత్రంలో పేర్కొంది. గతంలో ఈ యూనివర్సిటీ పై చాలావరకు ఫిర్యాదులు వచ్చాయి. అయినప్పటికీ యాజమాన్యం వాటిని అత్యంత సమర్థవంతంగా తొక్కి పెట్టింది. మరి ఇప్పుడు సిబిఐ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఏం జరుగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

# అవినీతిని బయటపెట్టినందుకు ఐపీఎస్ పై హత్యాయత్నం

చెన్నై, ఫిబ్రవరి 5, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం సంచలనంగా మారింది. తనను హతమార్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె డీజీపీకి రాసిన లేఖ వెలుగులోకి రావడంతో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. తమిళనాడు జరిగిన ఈ ఘటనపై రాజకీయ దుమారం రేగుతోంది. డీజీపీ శంకర్ జివాల్‌కు అడిషినల్ డీజీపీ కల్పనా నాయక్ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది జులై 29న చెన్నై నగరంలోని తన కార్యాలయం మంటల్లో కాలిబూడిదయ్యిందని, ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ఆ లేఖలో ఏడీజీపీ పేర్కొన్నారు.తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. పోలీసు శాఖలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, జైలువార్డెన్లు, ఫైర్ సిబ్బంది ఉద్యోగాల భర్తీలో జరిగిన అవకతవకలను బయటపెట్టిన కొద్ది రోజులకే ఈ ఘటన జరిగిందని సీనియర్ ఐపీఎస్ అధికారిణి లేఖలో తెలిపారు. కోర్టు ఉత్తర్వులను అధిగమించి ఎంపిక ప్రక్రియను అడ్డుకుని.. దానివల్ల జరగబోయే అప్రతిష్ట నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడానని చెప్పారు. అదే తన ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టిందని కల్పనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన రోజున కొద్ది నిమిషాలకు ముందు కార్యాలయానికి తాను వెళ్లుంటే ప్రాణాలు పోగొట్టుకునేదాన్ని అని చెప్పారు. ఉద్యోగాల ఎంపిక తన ఆమోదం లేకుండానే జరిగినట్లు ఆమె ఆరోపించారు.ఓ సీనియర్ పోలీసు అధికారి ప్రాణాలకే భద్రత లేనప్పుడు, సాధారణ పోలీసుల పరిస్థితి ఏంటి? అని నాయక్ ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన 15 రోజుల తర్వాత ఆగస్టు 15న తాను డీజీపీకి లేఖ రాశానని, దాని ప్రతులను హోంశాఖ కార్యదర్శి, చెన్నై పోలీస్ కమిషనర్‌కు కూడా పంపినట్లు చెప్పారు. తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంపై విచారణ జరపాలంటూ ఆరునెలల కిందటే ఆదేశించినప్పటికీ నివేదిక ఇంకా బయటపెట్టలేదన్నారు.అటు, ఏడీజీపీ కల్పనా నాయక్ ఆరోపణలపై డీజీపీ వివరణ ఇచ్చారు. ఆమె ఆఫీసులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం వెనుక ఎలాంటి కుట్రలు లేవన్నారు. ఆ సంఘటన ప్రమాదంగానే భావిస్తున్నామని డీజీపీ శంకర్ జివాల్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డీజీపీ ఆఫీసులో ఆమె ఫిర్యాదు చేశారని, దీనిపై ఎగ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని వివరించారు. ఫోరెన్సిక్, అగ్నిమాపకశాఖ నిపుణులు, విద్యుత్ శాఖ అధికారుల ఘటనా స్థలిలో ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు.అటు, ఏడీజీపీ లేఖపై మాజీ సీఎం, ప్రతిపక్షనేత ఎడిప్పాడి పళనిసామి స్పందిస్తూ.. ఉద్యోగ నియమాకాల్లో అవినీతిని బట్టబయలు చేసిన ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం జరగడంగ్ర్భాంతికి గురిచేసిందని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఏం చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. దీనిపై మద్రాసు హైకోర్టు న్యాయమూర్తితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని పీఎంకే అధినేత ఎస్ రాందాస్ డిమాండ్ చేశారు.

# 58: 42 వాటానే...తేల్చి చెప్పిన కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది.కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు పలికింది. మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదని సుతిమెత్తగా మొట్టికాయలు వేసింది. తదుపరి సమావేశం నాటికి షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలని, వాటి పంపకాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు.రాష్ట్రాల విభజన అన్నాక ఉమ్మడి ఆస్తులు, అప్పులను కూడా పంచుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించే క్రమంలో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన వంటి అంశాల్లో జనాభా దామాషా నిష్పత్తిని అనుసరించారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రకారం 58:42 నిష్పత్తిలో.. అంటే 58 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 42 శాతం వాటా తెలంగాణకు దక్కేలా ప్రతిపాదనలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఉద్యోగులు, రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి ఆస్తులు, రాష్ట్రం వెలుపల ఉన్న ఉమ్మడి ఆస్తులు, విద్యా సంస్థలు, ఉమ్మడి రుణాలు వంటి అనేకాంశాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో పొందుపరిచి, వాటిని ఎలా విభజించుకోవాలో సూచించారు. ఈ ప్రకారం ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాలు, వాటిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉమ్మడి నిధులు వంటివన్నీ విభజించుకుని పదేళ్లుగా ఎవరికి వారు పరిపాలన చేసుకుంటున్నారు.అయితే విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఈ రెండు షెడ్యూళ్లలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ వంటి పదుల కొద్ది సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థల విభజన పూర్తయినప్పటికీ.. రెండు షెడ్యూళ్లలో పొందుపరిచిన సుమారు 20 సంస్థల విభజన విషయంలోనే పేచీ నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న సంస్థల్లో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్, తెలుగు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం షీలా బెడె నేతృత్వంలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి విస్తృత సంప్రదింపుల తర్వాత కొన్ని సిఫార్సులు కూడా చేసింది. అయినా సరే.. రెండు రాష్ట్రాలు తమ వైఖరి విషయంలో మొండిపట్టుతో ఉన్నాయి.చాలా సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా ఉండడంతో వాటికి సంబంధించిన స్థిరాస్తులు సైతం తెలంగాణ భూభాగంలోనే ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్, కార్పొరేషన్లను విభజించే క్రమంలోనే పేచీ ఏర్పడుతోంది. ఆస్తుల్లో ఎక్కువ వాటా, అప్పుల విషయానికి వచ్చేసరికి తమకు సంబంధం లేదు అన్నట్టుగా రెండు రాష్ట్రాలు ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వైఖరిపైనే కేంద్ర హోంశాఖ అసహనంగా ఉంది. అందుకే హైలెవెల్ మీటింగ్‌లో పట్టువిడుపులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించాలని హితవు పలికింది.

## అక్రమవలసదారులను పంపించేయండి

గౌహాతి, ఫిబ్రవరి 5, అస్సాం రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడ్డ వారిని వారి స్వస్థలాలకు పంపించి వేయకుండా చాలా కాలంగా నిర్బంధించడం పట్ల ఫైర్ అయింది. వారందరినీ తిరిగి పంపించేందు కోసం శుభ ముహూర్తం కోసం వేచి చూస్తున్నారా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. వెంటనే వారందరినీ వారి స్వస్థలాలకు పంపించి వేయమంటూ ఆదేశాలు జారీ చేసింది. అందుకోసం రెండు వారాల సమయం కూడా కేటాయించింది. అస్సాం సహా మరికొన్ని రాష్ట్రాల్లోకి విదేశాల నుంచి అనేక మంది వలసగా వస్తున్నారు. ఇటీవల కాలంలో అక్రమ చొరబాట్లు ఎక్కువ కాగా.. అస్సాం సర్కారు చర్యలు చేపట్టింది. ఈక్రమంలోనే మొత్తం 270 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. ఆపై వారిని నిర్బంధ కేంద్రాల్లో బంధించింది. అయితే గతేడాది డిసెంబర్ 9వ తేదీన ఇందులో అనేక మందిని వారి స్వస్థలాలకు పంపించి వేసింది. కానీ 63 మందిని మాత్రం అలాగే ఉంచింది. ఇప్పటికీ వీరంతా నిర్బంధ కేంద్రాల్లోనే ఉంటున్నారు. దీనిపై ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు అయిందిఅక్రమంగా అస్సాం రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వారిని దేశాలకు పంపాలంటూ వచ్చిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే సుప్రీం కోర్టు అస్సాం రాష్ట్ర సర్కారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరైనా దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని తెలిసిన వెంటనే వారిని తిరిగి వారి స్వస్థలాలకు పంపించి వేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. అలాగే నిర్బంధంలో ఉన్న విదేశీయులను వారి దేశాలకు పంపమని చెబితే.. వారు చిరునామా తెలియదని చెప్పి.. తరలింపు ప్రక్రియ ప్రారంభించడానికి నిరాకరిస్తున్నారంటూ మండి పడింది.చిరునామాలు తెలియవనే కారణంతో వారిని జీవితాంతం నిర్బంధ కేంద్రాల్లోనే ఉంచలేము కదా అంటూ అస్సాం సర్కారుకు తెలిపింది. వారికి వారి చిరునామాలు తెలిసిన తెలియకపోయినా.. అవి మనం పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. చొరబాటు దార్లను పంపడం కోసం మీరేమీ ముహూర్తం చూడడం లేదు కదా అంటూ ప్రశ్నించింది. అలాగే నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మంది విదేశీయులను రెండు వారాల్లోగా పంపించి వేయాలంటూ జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది.

# 13న బిగ్ మీటింగ్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5, అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశంఅమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ బిగ్ మీటింగ్‌కు రంగం సిద్ధం అవుతోంది. ఫిబ్రవరి 12 నుంచి 14వరకు అమెరికాలో మోదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్‌లో 13వ తేదీన ట్రంప్‌తో మోదీ భేటీ అవుతారు. అక్రమ వలసదారులు, వీసాలు, సుంకాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఫస్ట్ టైమ్ ఆయనతో మన ప్రధాని మోదీ సమావేశం అవుతున్నారు.అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెండు దేశాల సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన.. విశ్వాసపూరిత భాగస్వామ్యానికి- భారత్ కట్టుబడి ఉందని ట్రంప్‌కు తెలిపారు మోదీ. భారత్-అమెరికా ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి సౌభాగ్యాల కోసం కలసి పనిచేద్దామని ట్రంప్‌కు వివరించారు మోదీ.మోదీ, ట్రంప్ చర్చలపై వైట్‌హౌస్ అధికారిక ప్రకటన చేసింది. మోదీని అమెరికా పర్యటనకు ఆహ్వానించడంపై ఈ ఫోన్‌కాల్‌లో చర్చ జరిగిందని తెలిపింది. అలాగే రెండుదేశాల మధ్య పరస్పర సహకారం పెంపొందించుకోవడంపై ట్రంప్, మోదీ మధ్య చర్చ జరిగిందని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఆ ప్రకటనలో వివరించింది. దీంతోపాటు అమెరికా

తయారుచేసిన ఆయుధాల కొనుగోళ్లను పెంచాల్సిన అవసరాన్ని భారత్‌కు విజ్ఞప్తి చేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. పారదర్శకమైన ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని పెంచాలని కూడా మోదీని ట్రంప్ కోరారు. మరోవైపు రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ జరిగింది. ఈ ఏడాది తొలిసారి భారత్‌లో క్వాడ్ సదస్సు నిర్వహణపై మోదీ, ట్రంప్ ఈ ఫోన్‌కాల్‌లో చర్చించారని వైట్‌హౌస్ వివరించింది.అయితే ఇప్పటికే అక్రమ వలసదారులపై అమెరికా కొరడా ఝుళిపించింది. అక్రమ వలసలపై మోదీ, సరైన నిర్ణయం తీసుకుంటారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం పరిణామాల నేపథ్యంలో ట్రంప్-మోదీ బిగ్ మీటింగ్‌లో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్

ఖమ్మం, ఫిబ్రవరి 5, దేశవ్యాప్తంగా 120 కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయబోతున్నట్టు.. తాజా బడ్జెట్‌లో కేంద్రం స్పష్టం చేసింది. దీంతో కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ఆశలు బలపడుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే దీని నిర్మాణానికి అడుగులు పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇటు తెలంగాణ ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టింది. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.ఎయిర్‌పోర్టు స్థల పరిశీలనకు తెలంగాణ ప్రభుత్వం రూ.38లక్షలు మంజూరు చేసింది. ఇటీవలే టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ సర్వే పూర్తయ్యింది..కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపంలోని రామవరం- గరీబ్‌పేట గ్రామాల మధ్య ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం భూమిని కేటాయిం చింది. చుంచుపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్ మండలాల్లో ఈ ప్రాంతం విస్తరించి ఉంది.ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాన్ని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఇటీవల పరిశీలించారు. కేంద్ర బృందం పర్యటనతో ఈ ప్రాంత వాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.గతంలో కూడా ఈ ప్రాంతంలోని లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడుచెలక, పాల్వంచ మండలం గుడిపాడు- బంగారుజాల మధ్య ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు పలుమార్లు సర్వే చేశారు. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు.ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం 954 ఎకరాలు కేటాయించింది. దీంట్లో కేవలం 200 ఎకరాలు మాత్రమే ప్రజల నుంచి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మిగతాది ప్రభుత్వ భూమే అని వివరిస్తున్నారు.ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవరోధాలు లేవు. ముఖ్యంగా చెరువులు, కుంటలు, గుట్టలు వంటివి లేకపోవటం కలిసొచ్చే అంశం అని జిల్లా అధికారులు చెబుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రాంతం నాలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉంది. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, సారపాక తదితర పారిశ్రామిక ప్రాంతాలకు ఎయిర్‌పోర్టు నిర్మాణంతో రాకపోకలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. సుజాతనగర్ మండలంలో 197, కొత్తగూడెంలో 750, చుంచుపల్లి మండలంలో 7 ఎకరాలను ప్రభుత్వం విమానాశ్రయానికి కేటాయించింది.

# టూరిస్ట్ సెంటర్ గా పాకాల...

ఖమ్మం జఫిబ్రవరి 5, చుట్టు దట్టమైన అడవి. మధ్యలో వెండి రంగులో మెరిసే సరస్సు. విభిన్న జాతుల పక్షుల కిలకిలరావాలు. ఇవీ పాకాల ప్రత్యేకతలు. ఎప్పుడో కాకతీయుల కాలంలో నిర్మించిన సరస్సు.. ఇప్పటికీ ఎంతోమంది రైతులకు సాగునీరు అందిస్తోంది. వేలాది ఎకరాలకు ప్రాణం పోస్తోంది. కానీ.. కొందరి స్వార్థం కారణంగా.. ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలు కనుమరుగు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది.పాకాల చుట్టూ ఉన్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించింది. ఈ మేరకు ఇటీవలే నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వరంగల్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో పాకాల అడవులు విస్తరించి ఉన్నాయి. ఈ అడవులను పరిరక్షించేందుకు.. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ.. తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ కమిటీని నియమించిందిఈ కమిటీలో తెలంగాణ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్, పర్యావరణ శాఖ కార్యదర్శి, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు, యూనివర్సిటీకి చెందిన జీవావరణ శాస్త్ర అధ్యాపకులు, జిల్లా కలెక్టర్, జీవ వైవిధ్య బోర్డు సభ్యులు, అటవీశాఖ డీఎఫ్ఓ, పర్యావరణ శాఖ డైరెక్టర్ కూడా ఈ కమిటీలో ఉంటారు.సెన్సిటివ్ ఎకో జోన్‌గా ప్రకటించడంతో.. అధికారుల పర్యవేక్షణ పెరుగుతుంది.క్వారీయింగ్‌లను బంద్ చేయిస్తారు. ఇక్కడి వాగుల్లో ఇసుకను తీసేందుకు అనుమతించరు. అడవిని అభివృద్ధి చేసేందుకు ఎకో టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తారు. కొత్తగా పరిశ్రమలు, డ్యామ్‌ల నిర్మాణానికి కూడా అనుమతి ఇవ్వరు. కొండలు, గుట్టల వద్ద రాళ్లు కొట్టడాన్ని అనుమతించరుపాకాల అటవీ ప్రాంతంలో చాలా గ్రామాలు, గూడెలు ఉన్నాయి.

# కంట్లో నలుసుగా మారిన తీన్మార్ మల్లన్న



హైదరాబాద్, ఫిబ్రవరి 5, )కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ స్వపక్షంలో విపక్షంలా మారాడు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అప?పటి సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడం, నాటి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా వెలుగులోరి వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పలుమార్లు తీన్మార్ మల్లన్నను అరెస్టు చేయించింది. దీంతో ఆయన బీజేపీలో చేరారు. తర్వాత బయటకు వచ్చి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీనియర్లను కాదని తీన్మార్ మల్లన్నకు టికెట్ ఇచ్చి గెలిపించింది. కానీ, ఇప్పుడు సొంత పార్టీపైనే విమర్శలు చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. రెండు రోజుల క్రితం వరంగల్‌లో నిర్వహించిన బీసీల సభకు హాజరై రెడ్డి సమాజికవర్గంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇక తాజాగా కుల గణన నివేదికను తప్పు పట్టారు. లైవ్‌లోనే కులగణన పత్రాలను తగులబెట్టారు. అంతే కాకుండా బీసి కులగణన సర్వే రిపోర్ట్ ని ఉచ్చ పోసి తగల పెట్టాలంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఇది రెండ్లు ఆడుతున్న డ్రామా అంటు మండిపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో కుల గణనపై ఒకవైపు సంబరాలు జరుగుతున్నాయి. తీన్మార్ మల్లన్న మాత్రం సర్వేకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న?తాజాగా కులగణనపై తీవ్ర వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.ఓ యూట్యూబ్ చానెల్‌లో లైవ్‌లో కుల గణన నివేదికపై మాట్లాడని మల?లన్న చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. కుల గణన పూర్తిగా బోగస్ అని మండిపడ్డారు. అది జానారెడ్డి సర్వే అని హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ చేసిన సర్వే వంద శాతం కరెక్ట్ అని తెలిపారు. కాంగ్రెస్ కులగణన రిపోర్ట్టను ఉచ్చపోసి తగలబెట్టాలని దారుణంగా వా?యక్యానించారు. ఉచ్చపోస్తే కాలదు కాబట్టి వట్టిగా తగలబెడుతున్నానని లైవ్‌లోనే కాల్చారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలలెవరూ స్పందించలేదు. అంతా మౌనం వహిస్తున్నారు.

నాలుక మడత...

జర్నలిస్టుగా.. యూ ట్యూబ్ ఛానల్ ఓనర్ గా తీన్మార్ మల్లన్న తెలుగు రాష్ట్రాల్లో ఓ సంచలనం.. స్వతంత్రంగా ఎమ్మెల్సీగా పోటు చేసి.. నాటి అధికార భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేశ్వర్ రెడ్డికి చుక్కలు చూపించాడు. ఆ తర్వాత తన ప్రయోజనాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీలో చేరాడు. కొంతకాలానికి అందులో నుంచి బయటికి వచ్చాడు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాడు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాడు. ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటికీ తీన్మార్ మల్లన్న ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ వాయిస్ వినిపించలేదు. తన సొంత యూట్యూబ్ ఛానల్ లో తన వాయిస్ మాత్రమే వినిపించాడు. అవసరమైతే అధికార కాంగ్రెస్ పార్టీని విమర్శించడానికి కూడా వెనుకాడడం లేదు.. ఆమధ్య కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేయడంతో.. సొంత పార్టీ నాయకులే తీన్మార్ మల్లన్న పై విరుచుకుపడ్డారు. అయినప్పటికీ తీన్మార్ మల్లన్న తన తీరు మార్చుకోలేదు. పైగా ఇటీవల నిర్వహించిన బీసీ సభలో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై కూడా తీవ్రంగా మండిపడ్డారు.. ప్రస్తుతం కొనసాగుతున్న రేవంత్ రెడ్డి చివరి రెడ్డి ముఖ్యమంత్రి అని జోస్యం చెప్పారు. 2028 లో ఖచ్చితంగా బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని.. తీన్మార్ మల్లన్న స్పష్టం చేశాడు. ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించాయి. ముఖ్యంగా ఓ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి..కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మల్లన్న తీవ్రస్థాయిలో విమర్శలు చేసేవాడు. అయితే అనూహ్యంగా ప్రస్తుత ప్రభుత్వం చేసిన సమగ్ర సర్వేను మల్లన్న విమర్శించాడు. ఆ సర్వే జరిగిన తీరు సహేతుకంగా లేదని మండిపడ్డాడు. అయితే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన తొలి రోజుల్లో సమగ్ర సర్వేను నిర్వహించారు. ఆ సర్వే ఎలాంటి ఫలితాలు ఇచ్చిందో తెలియదు కాని.. ఆ సర్వేను నూటికి నూరు శాతం కరెక్ట్ అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. అయితే మంగళవారం నాటి మండలి సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. నాటి కెసిఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన సర్వేలో పందుల లెక్క ఎంత ఉందో చెప్పారు గానీ.. బీసీల లెక్క ఎంత ఉ ందో చెప్పలేదని నాలుక మడత పెట్టారు. కేవలం రోజు వ్యవధిలోనే మల్లన్న మాట మార్చడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి అనుకూల నెటిజన్లు ఓ ఆట ఆడుకుంటున్నారు. మల్లన్న తీరుపై మండిపడుతున్నారు. సోమవారం ఒక మాట.. మంగళవారం మరొక మాట.. ఇలా నాలుక మడత ఎందుకు పెడుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుడికి మాటమీద నిలబడే సత్తా ఉండాలని.. కానీ తీన్మార్ మల్లన్న విద్యాధికుడైనప్పటికీ ఇలా వ్యవహరించడం సరికాదని దుయపడుతున్నారు. మరి దీనిపై తీన్మార్ మల్లన్న ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది. అన్నట్టు తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా తప్పు పట్టడం విశేషం.

ఇక తెలంగాణ ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీలో సమగ్ర సర్వేకు సంబంధించి వివరాలను ప్రకటించింది. ఈ జాబితాలో కులాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసింది. దానిని పార్లమెంటుకు పంపించింది. దీనిపై శాసనసభలో చర్చ జరిగింది.ఈ చర్చలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి కేటీఆర్ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వే మొత్తం డొల్ల అని.. సాక్షాత్తు వాళ్ళ పార్టీ ఎమ్మెల్సీ నే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ జనాభా తగ్గిందని.. సర్వే చేసిన విధానం బాగోలేదని కేటీఆర్ అన్నారు.. అయితే దీనికి కౌంటర్ ఇవ్వలేక అధికార పార్టీ మల్ల గుల్లాలు పడింది.. ఇదే క్రమంలో తీన్మార్ మల్లన్న ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాడని.. సోషల్ మీడియాలో నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగట్టాడని.. ఇప్పుడు అదే తీన్మార్ మల్లన్న ప్రభుత్వానికి కంటగింపుగా మారాడని.. కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులను తీసుకొస్తున్నాడని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.. మరి దీనిపై తీన్మార్ మల్లన్న ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. అన్నట్టు తీన్మార్ మల్లన్న బీసీ సభ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఫోటోలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది.

# కొత్త కార్డులతో పెరిగిన బియ్యం కోట...

కరీంనగర్, జఫిబ్రవరి 5,తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీకి రంగం సిద్ధమైంది. గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా లబ్దిదారులకు కొత్త కార్డులు ఇచ్చారు. కార్డులును పొందిన వారందరికీ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అందుకు అవసరమైన కోటాను ఆయా జిల్లాలకు కేటాయించింది.ఉ మ్మడి కరీంనగర్ జిల్లాలోని 63 మండలాలు, 14 పురపాలికలు, రెండు నగర పాలక సంస్థలు గ్రామ, వార్డు సభలు నిర్వహించి జాబితాలో ఉన్నవారి పేర్లను చదివి వినిపించారు. ఆ తర్వాత గతనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభించే లక్ష్యంతో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులుగా గుర్తించారు. ఉమ్మడి జిల్లాలోని 1,608 మందికి రేషన్ కార్డులు అందజేశారు. కొత్త కార్డుల్లో 9,663 యూనిట్లు (లబ్ధిదారులు) నమోదవగా ఈ నెల నుంచి వారికి బియ్యం పంపిణీ చేయనున్నారు.కొత్త కార్డుల్లోని లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు ఉమ్మడి జిల్లాకు ఈ నెలలో 54.751 మెట్రిక్ టన్నుల బియ్యం కోటా పెరిగింది. మరోవైపు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన మిగతా లబ్దిదారులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కొత్త రేషన్ కార్డుల కోసం నాలుగు జిల్లాల్లో కలిపి 1,01,103 దరఖాస్తులు వచ్చాయి. అర్హులను గుర్తించే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి వచ్చే నెల నుంచి వారికి కూడా బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కరీంనగర్ సివిల్ సప్లై అధికారి నర్సింగరావు మాట్లాడుతూ గత నెలలో మండలాని ఒక గ్రామంలో పంపిణీ చేసిన రేషన్ కార్డుల్లోని లబ్దిదారులకు ఈ నెల నుంచే బియ్యం పంపిణీ జరుగుతుందని చెప్పారు. వచ్చే నెలకు కార్డులు, లబ్దిదారుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ, సభ్యుల పేర్లు చేర్చడం, అనర్హుల పేర్లు తొలగించడం నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు మీ-సేవ కేంద్రాల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికి ఇంకా తమ లాగిన్లోకి రాలేదని, ఈ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే నూతన సభ్యుల పేర్లను చేర్చుతామని చెప్పారు.

# 10 స్థానాలకు ఉపఎన్నికలు... తప్పవా

హైదరాబాద్, ఫిబ్రవరి 5,తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది తర్వాత పరిణామాలతో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ నేతలు పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్‌కు ముందుగా ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలు.. తర్వాత హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో కేటీఆర్‌తోపాటు పలువురు సుప్రీ కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని అసెంబ్లీ సెక్రెటరీని ఆదేశించింది. ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు కూడా చేసింది. అనర్హతపై ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు.. ఎంతకాలం పడుతుందని ప్రశ్నించింది.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అసెంబ్లీ సెక్రెటరీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే నోటీసుల్లో ఎప్పట ఇవరకు వివరణ ఇవ్వాలో పేర్కొనలేదని సమాచారం. మరోవైపు నోటీసులు అందుకున్న పది మంది ఎమ్మెల్యేలు తమకు గడువు కావాలని కోరినట్లు సమాచారం.ఇదిలా ఉండగా సుప్రీ కోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 10వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులు జారీ అయిన వారిలో దానం నాగేందర్, తెల్లాం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, సంజయ్‌కుమార్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఉ న్నారు.నియోజకవర్గాల డెవలప్మెంట్ కోసం అంటూ పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు ముఖ్యగా ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార పక్షంలోకి దూకడం సర్వసాధారణంగా జరిగే పరిణామే. ఈ కారణంగా ప్రభుత్వాలు పడిపోయి కొత్త ప్రభుత్వాలు వచ్చన సందర్భాలు కూడా ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే క్రిష్ణ మోహన్ రెడ్డి, రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరారు. వీరు కాకుండా శాసన మండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) భానుప్రసాద్, బస్వరాజు సారయ్య, దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేషం, బొగ్గారపు దయానంద్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ ఫిరాయింపుల చట్టం ఏం చెబుతోంది?ఒక రాజకీయ పార్టీ నుంచి ఎన్నికల్లో గెలిచాక, వివిధ కారణాలను సాకుగా చూపెట్టి మరో రాజకీయ పార్టీలో దూకడాన్ని అడ్డుకునేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకొచ్చారు. 1985లో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే 52వ రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూలును చేర్చారు. అందులో 101, 102, 190, 191 ఆర్టికల్స్ లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం గురించి వివరంగా పేర్కొన్నారు. ఒక రాజకీయ పార్టీ బి ఫారంపై (పార్టీ ఎన్నికల గుర్తు) గెలిచి, మరో పార్టీలో చేరి, విప్ ను ధిక్కరించిన సందర్భాల్లో స్పీకర్ అనర్హత వేటు వేయొచ్చు. అయితే, దీనిని నుంచి బయట పడేందుకు మెజారిటీ రాజకీయ పార్టీలు తమ పార్టీలో చేరిన వారిని తమ ఖాతాలో వేసుకోకుండా వారి మద్దతును మాత్రం కూడగడుతుంటాయి. అంతే కాకుండా ఒక పార్టీకి చెందిన మొత్తం సభ్యుల్లో 2/3 వంతు సభ్యులు పార్టీ మారితే, దానిని విలీనంగా పరిగణిస్తారు. ఇలాంటి సందర్భాల్లో ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తించదు.నాటి టీఆర్ఎస్ చేసింది అదే2014 ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో అధికారంలోకి వచ్చిన అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం టీడీపీ శాసనసభా పక్షాన్ని తమ పార్టీలో విలీనం చేసుకోవడం ద్వారా ఆ పార్టీకి చెందిన పదకొండు మంది ఎమ్మెల్యేల సంఖ్యను తమ ఖాతాలో వేసుకుంది. శాసనమండలిలోనూ ఇదే జరిగింది. టీడీపీకి చెందిన ఎమ్మెల్సీలు అప్పటి టీఆర్ఎస్ లో విలీనం అయ్యారు. 2018 శాసన సభ ఎన్నికల్లో రెండో సారి అధికారం చేపట్టిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుంది. రెండింట మూడొంతుల మంది ఎమ్మెల్యేలు ఇలా పార్టీ మారడంతో

కాంగ్రెస్ శాసన సభాపక్షం, బీఆర్ఎస్ శాసన సభాపక్షంలో వీలినం జరిగినట్లు ప్రకటించారు. దీంతో ఫిరాయింపుల చట్టం వర్తించలేదు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ టీడీపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని బలం పెంచుకున్నట్టే.., కాంగ్రెస్ సైతం అదే బాటలో ఉంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుంటోంది. కానీ, బీఆర్ఎస్ శాసన సభాపక్షాన్ని విలీనం చేసుకునేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు ఇంకా కాంగ్రెస్ లోకి రాలేదు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రధానంగా దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులను టార్గెట్ చేసి స్పీకర్ కు ఫిర్యాదు చేసింది. వాస్తవానికి తమ పార్టీ ఎన్నికల గుర్తుపై గెలిచిన సభ్యుడు ఇతర పార్టీలోకి వెళ్లడాన్ని నిరిస్తూ ఫిర్యాదు చేస్తే, సదరు సభ్యుడిపై అనర్హత వేటు వేసే నిర్ణయాధికారం సభాపతి (స్పీకర్)కి ఉంటుంది.ఇప్పటికే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ శాసన సభాపక్ష తరపున స్పీకర్ కు ఫిర్యాదు చేసినా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ హై కోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన సభ్యులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేసినా, చర్యలు తీసుకోవడంలో విఫలమైనా కోర్టుల్లో సవాల్ చేసే వెసులుబాటును పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కల్పించింది. దీని ఆధారంగానే బీఆర్ఎస్ హై కోర్టును ఆశ్రయించగా, నాలుగు వారాల్లోగా నిర్ణయాన్ని ప్రకటించాలని, ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ ముందు ఉంచాలని శాసన సభా కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది.

# ఫ్రస్టేషన్ లో మావోయిస్టులు

## ఇన్ ఫార్మర్లను చంపేస్తున్న నేతలు

వరంగల్, ఫిబ్రవరి 5 (న్యూస్ పల్స్)గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితి లోకి వెళ్లిపోయారు. ఆ ఫ్రస్టేషన్ గత కొన్ని నెలలుగా సామాన్యులపై తీర్చుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతున్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుద్గి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మద్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మద్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుధాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 2రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వనికి పోతున్నాయి.వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుంటున్నారు

# ఇక ముంబై, బెంగళూరు, చెన్నైలకు గంటే... వచ్చేస్తున్నాయ్... బుల్లెట్ ట్రైన్స్

హైదరాబాద్, ఫిబ్రవరి5, హైదరాబాద్ సిగలో మరో మణిహారం వచ్చి చేరనుంది. ఎన్నో రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న హైదరాబాద్ నగరానికి త్వరలోనే బుల్లెట్ రైలు రాబోతోంది. దేశంలో ఇప్పటికే బుల్లెట్ రైలు నిర్మాణం కొనసాగుతుండగా.. ఆ ప్రాజెక్టులో ఇప్పుడు హైదరాబాద్ కూడా చేరింది. బుల్లెట్ రైలు కారిడార్ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌కు కూడా బుల్లెట్ రైలు రానుంది. ఈ బుల్లెట్ రైలు పట్టాలెక్కితే.. ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు గంటల్లోనే చేరుకోవచ్చు. హైదరాబాద్ వాసులకు మరో అద్భుతమైన వార్త. ఇప్పటికే దేశంలో, ప్రపంచంలో హైదరాబాద్ పేరు మారుమోగిపోతుండగా.. తాజాగా మరో గొప్ప అవకాశం వచ్చింది. దేశంలో ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టులో హైదరాబాద్ వరకు విస్తరించనున్నారు. దేశంలోని పలు కీలక నగరాలను కలుపుతూ నిర్మిస్తున్న ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా.. హైదరాబాద్‌లోనూ బుల్లెట్ రైలు పరుగులు పెట్టనుంది. ఈ బుల్లెట్ రైలు నిర్మాణం పూర్తి అయితే.. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబై నగరాలకు మరింత వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. కేవలం రెండు గంటల్లోనే హైదరాబాద్ నుంచి బెంగళూరుకు చేరుకోవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.దేశంలోని ప్రధాన నగరాల మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ బుల్లెట్ రైలు కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించాలని నిర్ణయించిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఇదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలకు మధ్య ప్రయాణ దూరం భారీగా తగ్గనుంది.ప్రస్తుతం దేశంలోనే మొట్టమొదటి బుల్లెట్ రైలు మార్గాన్ని ముంబై-అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. జపాన్ సంస్థ టెక్నాలజీ, ఆర్థిక సాయంతో ఈ హైస్పీడ్ రైల్ కారిడార్‌ను రైల్వే శాఖ నిర్మిస్తున్నారు. ఈ ముంబై-అహ్మదాబాద్ మార్గంలో జపాన్ తయారు చేసిన బుల్లెట్ రైలు పరుగులు పెట్టనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ రైల్ కారిడార్లను దేశంలో నిర్మించేందుకు రైల్వే శాఖ తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఇందులో హైదరాబాద్-ముంబై బుల్లెట్ రైలు.. హైదరాబాద్-బెంగళూరు బుల్లెట్ రైలు.. హైదరాబాద్-చెన్నై బుల్లెట్ రైలు మార్గాలు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, అండర్‌గ్రౌండ్ మార్గాల్లో నిర్మించనున్నట్లు తెలుస్తోంది.హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య దూరం 618 కిలోమీటర్లు కాగా..

సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణిస్తే ప్రయాణ సమయం 11 గంటలు ఉంటుంది. అదే వందే భారత్ రైలులో వెళ్తే ఎనిమిదిన్నర గంటల్లో చేరుకోవచ్చు. కానీ.. ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే మాత్రం.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే చేరుకునే వెసులుబాటు లభిస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అలాగే హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా.. సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటలు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇక బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే మాత్రం రెండున్నర గంటల్లోనే హైదరాబాద్ నుంచి చెన్నైకి చేరుకోవచ్చు. అయితే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 ఏళ్లు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

# ప్యారానగర్ లో అర్ధరాత్రి హైడ్రామా

సంగారెడ్డి,సంగారెడ్డి జిల్లా ప్యారానగర్ లో నూతనంగా నిర్మిస్తున్న డంపుయార్డు విషయంపై గుమ్మడిదల మండలానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరుపార్టీల నాయకులని పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసారు. జీహెచ్ఎంసి కి చెందిన వందల టిప్పర్లతో ప్యారానగర్ లో అర్ధరాత్రి డంపూయార్డు నిర్మాణపనులను అధికార యంత్రాంగం చకచకా నడిపించింది. చేసారు. ఒకవైపు అరెస్టులు, మరోవైపు డంపూయార్డు పనులతో అర్ధరాత్రి ప్యారానగర్,నల్లవల్లి గ్రామప్రజలు ఉలిక్కిపడ్డారు. మొదటి నుండి ప్యారానగర్ లో డంపూయార్డు నిర్మానాలు చేపట్టవద్దంటూ గతంలోనే ధర్నాలు,రాస్తో రోకోలు చేస్తూ,అటూ అధికారులకు,ఇటూ రాజకీయ నాయకులకు కలిసి గుమ్మడిదల మండలానికి సంబందించిన ఇరుపార్టీల నాయకులు,ప్రజలు వినతి పత్రాలు ఇచ్చారు.

# బడ్జెట్ కోసం కసరత్తు...

విజయవాడ, ఫిబ్రవరి 5, ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడింది. అయితే సమావేశాలపై ఒక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. బడ్జెట్ ఎప్పుడు ప్రవేశ పెడతారో నిర్ణయం తీసుకోనుంది. ఈనెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో బడ్జెట్ ఎప్పుడు ప్రవేశ పెట్టాలా అన్నదానిపై డిసైడ్ కానుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే బడ్జెట్ రూపొందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. కానీ బడ్జెట్ మాత్రం ఎప్పుడు ప్రవేశ పెట్టాలా అన్న దానిపై ఈనెల 6న జరిగే క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటారు. ఇప్పటికే ప్రభుత్వం వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటోంది.ప్రధానంగా సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయి కసరత్తు చేస్తోంది. వీటికి సంబంధించి బడ్జెట్లో కేటాయింపులు చేయనుంది. అయితే ఈ సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ శాఖల నుంచి కీలక ప్రతిపాదనలు కూడా వచ్చాయి. వాటిపై క్యాబినెట్లో చర్చించనున్నారు. అదే సమయంలో కీలక బిల్లులను సైతం సిద్ధం చేస్తున్నారు. ఈసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడు వారాలకు పైగా నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో నాలుగైదు రోజులపాటు మాత్రమే బడ్జెట్ సమావేశాలు కొనసాగాయి. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఇలానే కొనసాగింది. అప్పట్లో విపక్షాలుగా ఉన్న తెలుగుదేశం, జనసేన దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసేవి. ఎక్కువ రోజులు అసెంబ్లీ సెషన్స్ నిర్వహించాలని కోరేవి. అందుకే ఇప్పుడు అధికారంలోకి రావడంతో వీలైనంతవరకు ఎక్కువ రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోందిఈసారి బడ్జెట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. వార్షిక బడ్జెట్ కావడంతో పూర్తిస్థాయి కేటాయింపులు ఉంటాయని భావిస్తున్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలకు భారీగా కేటాయింపులు పెంచే ఛాన్స్ కనిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది. సూపర్ సిక్స్ పథకాల్లో పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ తప్ప ఇంకా ఏమీ అమలు చేయలేదు. అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉగాది నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభం కానుంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి తల్లికి వందనం ప్రారంభించేందుకు కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బడ్జెట్లో కేటాయింపులు చేయడం ద్వారా ఈ పథకాలపై ఒక స్పష్టత ఇవ్వనుంది కూటమి ప్రభుత్వం. బడ్జెట్ కేటాయింపులు బట్టి సంక్షేమ పథకాల అమలుపై ఒక స్పష్టత రానుందిబడ్జెట్ రూపొందించే పనిలో బిజీగా ఉన్నారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్. అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు కోరారు. అదే సమయంలో పెండింగ్ బిల్లులు, ఇతరత్రా కేటాయింపులపై కూడా కసరత్తు చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ కావడంతో.. భారీ అంచనాలు ఉన్నాయి. అందుకే వాటిని అందుకునేందుకు వీలుగా.. బడ్జెట్ రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# భవన నిర్మాణాలపై కొత్త మార్గదర్శకాలు

విజయవాడ, ఫిబ్రవరి 5, భవన నిర్మాణ అనుమతులపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు ఇచ్చింది. ఒక్క సీఆర్డీఏ మినహా రాష్ట్రంలోని అన్ని చోట్లా భవన నిర్మాణ అనుమతుల జారీ అధికారాన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల నుంచి పట్టణ స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.300 చ.మీటర్లు లోపు నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ను ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో సవరణలు చేశారు. ఇంజినీర్లు, ఆర్కిటెక్టులు, టౌన్‌ప్లానర్లు సైతం దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. దీంతో పాటు లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌లు కూడా ఇంటి ప్లాన్‌ను ధ్రువీకరించి అప్లోడ్ చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే కేవలం నివాస భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పోర్టల్‌లో ప్లాన్ అప్లోడ్ నిబంధనలను సులభతరం చేసింది.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు భవన నిర్మాణ అనుమతులను మరింత సరళతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతులకు సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. అయితే ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా భవన యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ సీఎస్ సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు

# పడకేసిన పర్యాటకం

కాకినాడ, ఫిబ్రవరి 5, కాకినాడ బీచ్ ఒకప్పుడు డచ్ వారి వర్తక స్థావరం. ఇక్కడ పురాతనమైన లైట్ హౌస్, చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయి. ఇక్కడి బీచ్ విశాలమైన ఇసుక తిన్నెలు, స్వచ్ఛమైన నీరు, ఆహ్లాదకరమైన సూర్యాస్తమయాలకు ప్రసిద్ధి చెందింది. కానీ.. కనీస సౌకర్యాల లేమితో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు.కాకినాడ తీరం అందాలను ఆస్వాదించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారు. కేవలం ఏపీ నుంచే కాదు.. తెలంగాణ నుంచి కూడా ఎక్కువ మంది వస్తారు. ముఖ్యంగా అక్టోబర్ నుంచి మార్చి వరకు టూరిస్టుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అయితే.. రద్దీకి తగ్గట్టు సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు.కాకినాడ తీరంలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద పర్యాటకం పడకేసింది. ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. గతంలో ఏర్పాటైన బీచ్ పార్క్‌లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. సందర్శకులకు ఆహ్లాదం, వినోదం పంచేందుకు ఏర్పాటు చేసిన పార్కులో లేజర్ షోలు అటకెక్కాయి. ఏళ్ల తరబడి సరైన నిర్వహణ లేకపోవడంతో.. ఈ దుస్థితి దాపురించింది.బీచ్‌కు వచ్చేవారు బస చేయడం కోసం సమీపంలోనే హరిత రిసార్ట్స్ నిర్మించారు. కానీ వాటి పనులు పూర్తి కాకపోవడంతో.. పర్యాటకులు బస చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటు యుద్ధ విమానాల ప్రదర్శనశాల పనులు పూర్తైనా.. ప్రారంభించలేదు. సముద్ర స్నానాలు ఆచరించేవారికి కనీస వసతులు లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.బీచ్‌కు వచ్చే పర్యాటకులు సముద్రంలో స్నానం చేస్తారు. ఆ తర్వాత వారు కనీసం బట్టలు మార్చుకునే సౌకర్యం కూడా లేదు. దీంతో తడిబట్టలతో ఇళ్లకు వెళ్తున్నారు. లోకల్ వారైతే ఎలాగోలా వెళ్తారు. కానీ.. దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో వలంటీర్లు

గుంటూరు, ఫిబ్రవరి 5, ఏపీలో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఇంట్రెస్టింగ్‌గా మారాయి. రెండు స్థానాలకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోల్స్ జరగబోతున్నాయి. ఈ నెల 27న జరిగే ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. అయితే గత ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు..ఈ రెండు స్థానాలపై గురిపెట్టాయి.ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి వారి గెలుపు బాధ్యతను ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల వలసలతో డీలా పడిపోయిన వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయకూడదని డిసైడ్ అయింది. దీంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉంటుందని భావించిన కూటమికి..వాలంటీర్ల రూపంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కూటమి పార్టీల అభ్యర్థులపై పోటీకి వాలంటీర్లు సై అంటుండటం ఆసక్తి రేపుతోంది.కృష్ణ-గుంటూరు, గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక వేడెక్కుతోంది. ప్రతిపక్షం వైసీపీ పోటీకి దూరంగా ఉండిపోవడంతో గెలుపు నల్లేరు మీద నడకే అని భావించాయి కూటమి పార్టీలు. అనూహ్యంగా పోటీకి సై అంటూ వాలంటీర్లు దూసుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమకిచ్చిన మాటను తప్పారంటూ కూటమి అభ్యర్థులను దెబ్బతీయాలని భావిస్తున్నారట వాలంటీర్లు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తమలో ఒకరిని పోటీకి నిలబెట్టాలని నిర్ణయించారు.విజయవాడలో జరిగిన సమావేశంలో గోదావరి జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీగా వాలంటీర్ వానపల్లి శివగణేశ్, కృష్ణ-గుంటూరు నుంచి వాలంటీర్ లంక గోవింద రోజులు పోటీకి దిగనున్నారు. గత ప్రభుత్వంలో సేవలు అందించిన వాలంటీర్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కన పెట్టింది. అయితే పలుసార్లు విజ్ఞప్తి చేసినా..నిరసన తెలిపినా వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీంతో ఎమ్మెల్సీగా పోటీ చేసి తమ సత్తా చాటాలని వాలంటీర్లు భావిస్తున్నారు.గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి వాలంటీర్లే కారణమనే అభిప్రాయం ఉంది. క్యాడర్, లీడర్లను పట్టించుకోకుండా వాలంటీర్లకు పెద్దరికం ఇవ్వడం వల్లే కార్యకర్తలు అసంతృప్తికి లోనయ్యారన్నది కాదనలేని వాస్తవం. వైసీపీ ఓడిపోవడానికి ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటనేది పొలిటిక్స్ ఎక్స్‌పర్ట్స్ మాట. అయితే వాలంటీర్లు మాత్రం ఐదేళ్లు ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నామని, కూటమి ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రచారం చేస్తున్నారు.కూటమి గెలిస్తే వాలంటీర్ల వేతనాలను రూ.10 వేలు చేస్తామని చెప్పారని, విద్యార్హతకు తగినట్లు ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మాట మార్చి వాలంటీర్లు విధుల్లోనే లేరని తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను మోసగించిన ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికలను అస్త్రంగా వాడుకుని నిరసన తెలియజేస్తామంటున్నారు.ఒక్కో ఎమ్మెల్సీ స్థానంలో దాదాపు 3 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఒక్కోచోట దాదాపు లక్షన్నర ఓటర్లను చేర్పించారు. ఈ పరిస్థితుల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయంపై నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే అనూహ్యంగా వాలంటీర్లు రంగంలోకి దిగడం, వారికి ఓటర్లతో నేరుగా సంబంధాలు ఉండటంతో ఎంతటి ప్రభావం చూపుతారనే చర్చ జరుగుతోంది. వాలంటీర్లు విజయం సాధించే అవకాశాలు లేకపోయినా వారికి దక్కే ఓట్లు ప్రభుత్వ వ్యతిరేకతను తెలియజేసే చాన్స్ ఉందంటున్నారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు ఉత్కంఠ రేపుతోంది.

# కొత్తగా 7500 ఆదర్శ పాఠశాలలు



విజయవాడ, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేపట్టేందుకు సిద్ధమైంది. వచ్చే విద్యా సంవత్సరం(2025-26) నుంచి 7500 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం గత వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.117ను రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది.త్వరలో కొత్త విద్యా విధానంపై ఉత్తర్వులు జారీ చేయనున్నారు. కొత్త విధానంలో 1 నుంచి 5 తరగతులు ఉండే పాఠశాలల్లో క్లాస్ కు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించనున్నారు. 60 మంది విద్యార్థులు ఉండాలనే నిబంధనను సడలించి, 50 మంది విద్యార్థులు ఉన్నా ఆదర్శ పాఠశాలలుగా గుర్తించాలని ప్రభుత్వం యోచిస్తుంది.వైసీపీ ప్రభుత్వంలో ప్రాథమిక పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత, హైస్కూళ్లకు మార్చారు. ఈ తరగతులను తిరిగి వెనక్కి తీసుకొచ్చి ప్రాథమిక బడుల్లో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. పాఠశాలల దూరం ఎక్కువగా ఉంటే బేసిక్ ప్రైమరీ స్కూళ్లను కొనసాగించనున్నారు. ఇక్కడ 1 నుంచి 5 తరగతులు నిర్వహిస్తారు.విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయిస్తారు. జీవో 117ని రద్దు చేసిన తర్వాత తీసుకురాబోయే సంస్కరణలపై ప్రాథమికంగా క్షేత్రస్థాయిలో ప్రతిపాదనలను సిద్ధం చేశారు. పురపాలికల్లో వార్డును యూనిట్‌గా తీసుకుని ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేస్తారు.ప్రైవేట్ స్కూళ్ల మోజులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. దీంతో పాటు గత ప్రభుత్వం హయాంలో 3, 4, 5 తరగతులను హైస్కూళ్లకు తరలించడంతో సింగిల్ టీచర్ స్కూళ్ల సంఖ్య పెరిగింది. రాష్ట్రంలో 12,500 పైగా సింగిల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి.1, 2 క్లాసులు, 1-5 తరగతులను ఒక్క టీచర్ మాత్రమే నిర్వహిస్తున్నారు. కొత్త విధానంలో ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రీ స్కూల్ విద్యను అందించే అంగన్వాడీలను శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు. ప్రీస్కూల్‌తో పాటు 1, 2 తరగతులు బోధించే స్కూళ్లను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు.ప్రీస్కూల్, 1 నుంచి 5 తరగతి వరకు బోధన చేసే పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాలలు పరిగణిస్తారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా కొనసాగిస్తారు. ప్రీ స్కూల్, 1 నుంచి 5 ఐదో తరగతి వరకు బోధన చేసేలా గ్రామ పంచాయతీ, వార్డు, డివిజన్ లో ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయనున్నారు.కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల చట్టం రూపొందిస్తుంది. ఇప్పటికే ముసాయిదా చట్టాన్ని విద్యాశాఖ తయారు చేసింది. దీనిని బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. త్వరలోనే ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.ఫిబ్రవరి 10లోపు ప్రాథమిక సీనియారిటీ జాబితా విడుదల చేయనున్నారు. బదిలీల చట్టం డ్రాఫ్ట్ లో... రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు బదిలీలకు అర్హులు. ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ అవ్వాలి. సీనియారిటీని లెక్కింపులో అకడమిక్ సంవత్సరాలను ప్రామాణికంగా తీసుకోనే అవకాశం వంటి కీలక అంశాలు ఉన్నాయి.

# మున్సిపాల్టీల్లో పట్టించుకోని కేడర్

తిరుపతి, ఫిబ్రవరి 5,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాటలను నేతలు విశ్వసించడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు జగన్ మాటలను అసలు లీడర్లు లెక్క చేయడం లేదని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో జరిగిన డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నికల తీరు చూస్తే అర్థం కావడం లేదూ.. ఎందుకంటే జగన్ పార్టీ నేతలను పూర్తిగా వదిలేసినట్లే కనపడుతుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. నిన్న జరిగిన ఏ ఎన్నికలోనూ వైసీపీ తన పట్టును నిలుపుకోలేకపోయింది. దీనికి కారణం ఎవరు? కార్పొరేటర్లు, వార్డు సభ్యులు పార్టీని వదిలి వెళ్లిపోతున్నా స్థానిక నాయకత్వం కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు క్యాడర్ నుంచి వినిపిస్తున్నాయి. తిరుపతి కార్పొరేషన్ మినహా అన్నిచోట్ల వైసీపీ నేతలు చేతులు ఎత్తేశారు. నిబంధనలివే జిల్లాల నేతలతో సమావేశాలు... ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు అన్ని జిల్లాల నేతలో తాడేపల్లి కార్యాలయంలో సమావేశమయ్యారు. ముఖ్యంగా స్థానిక సంస్థల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు చేజారిపోకుండా ఉండేందుకు ఈ సమావేశాలను జగన్ ఏర్పాటు చేశారు. కడప జిల్లా పరిషత్ దగ్గర నుంచి నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశాలకు మున్సిపల్ ఛైర్మన్ల నుంచి ప్రజాప్రతినిధులందరూ హాజరయ్యారు. జిల్లాల్లో ముఖ్య నేతలు కూడా ఈ సమావేశానికి వచ్చి జగన్ ముందు జీ హుజూర్ అన్నారు.. అయితే జగన్ చెప్పిన మాటలు ఏంటంటే.. మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని, ఇప్పుడు పార్టీకి అండగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అంటే పార్టీలో కొనసాగాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దంటూ పరోక్షంగా నేతలకు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందని, నాలుగేళ్ల తర్వాత కానీ, 2027లో జమిలీ ఎన్నికలు జరిగినా గెలుప తమదేనని పదే పదే చెబుతున్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో మరోసారి మన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, అసంతృప్తి అధికార పార్టీపై పెరిగిందని, అందుకే ఎవరూ పార్టీని వీడివెళ్లవద్దంటూ జగన్ పదే పదే చెప్పుకుంటూ నేతలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు కానీ వైఎస్ జగన్ జిల్లా నేతల సమావేశంలో చేసిన హితబోధ వారి చెవికి ఎక్కినట్లు కనిపించలేదు. నేతలు పూర్తిగా చేతులెత్తేసినట్లే కనిపిస్తుంది. అధికార పార్టీ నుంచి సహజంగా ప్రలోభాలు వస్తాయి. కానీ అదే రీతిలో స్థానిక నేతలు కార్పొరేటర్లను కానీ, వార్డు సభ్యులకు గానీ ఆర్థికంగా ఏదో రకమైన హామీ ఇవ్వగలిగితే అన్ని స్థానాలను ఇలా కోల్పోయే వాళ్లం కామని క్యాడర్ అంటుంది. గత ఐదేళ్లలో ఆర్థికంగా సంపాదించుకున్న వారు కూడా ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఖర్చు చేయడానికి ముందుకు రాకపోవడంతోనే అన్నిచోట్ల జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారంటున్నారు. అంటే జగన్ చెప్పిన మాటలు నేతలు చెవికెక్కలేదనడానికి ఈ ఎన్నికల ఫలితాలు ఉదాహరణలుగా కనిపించడం లేదా? వైసీపీ క్యాడర్ నుంచి సోషల్ మీడియాలో ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# వ్యూహాత్మక తప్పిదాలు... వైసీపీకి అస్త్రాలు

అనంతపురం, ఫిబ్రవరి 5, ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మక తప్పిదాలకు పాల్పడుతోందా? విపక్షం వైసిపికి అస్త్రం అందిస్తోందా? ఆ పార్టీకి చేతినిండా పని చెబుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం చర్యలు పుణ్యమా అని.. వైసిపి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఒక విధంగా చెప్పాలంటే వైసీపీకి కూటమి ప్రభుత్వం జేజేతులా అస్త్రాలు ఇస్తోంది. దీనిని సద్వినియోగం చేసుకుంటే మాత్రం వైసీపీకి ఎంతో ప్రయోజనం. ప్రజల్లో తిరిగి బలం పుంజుకునే అరుదైన అవకాశం. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.కూటమి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది. ప్రారంభంలో సజావుగా పాలన నడిచినట్లు కనిపించినా.. పాలనలో లోటుపాట్లు వెలుగు చూడడం ప్రారంభించాయి. సంకీర్ణ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకుంటున్న నిర్ణయాలు, చర్యలు కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం నుంచి నేటి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకు వ్యూహాత్మక తప్పిదాలు కనిపిస్తున్నాయి. ఇవి కచ్చితంగా ప్రజల్లోకి బలంగా వెళ్తాయని.. ప్రతికూలత చూపుతాయని కూటమి నేతలు సైతం ఆందోళన చెందుతున్నారు.ముఖ్యంగా తిరుపతి వేదికగా జరిగిన పరిణామాలు కూటమి ప్రభుత్వ పాలనపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం ప్రారంభంలో కూటమి ప్రభుత్వం పై సానుకూలత చూపినా.. తరువాత మాత్రం కూటమిపైనే విమర్శలు వచ్చేలా చేసింది. అటు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు భక్తులు చనిపోయారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు వైఫల్యం చెందింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది.

# వైసీపీ నేతలు మౌనం వీడరా ఏమిటో

విజయవాడ, ఫిబ్రవరి 5,ఏపిలో వైసిపి ఓటమి తరువాత మాజీ మంత్రి జోగి రమేష్ మౌనవ్రతం పట్టారు. మూడు సార్లు వైసీపీ నుంచి పోటీ చేసి జోగి రమేష్ ఒక్కటంటే ఒక్కసారి గెలిచి.. జగన్ కేబినెట్లో బెర్త్ దక్కించుకున్నారు. 2014లో సొంత నియోజకవర్గం మైలవరం నుంచి పోటీ చేసిన ఆయన తన రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ మంత్రి దేవినేని ఉమా చేతిలో ఓటమి పాలయ్యారు. దాంతో ఇక మైలవరంలో జోగి రమేశ్ గెలుపు అసాధ్యమని భావించిన వైసీపీ అధ్యక్షుడు జగన్.. 2019 ఎన్నికల నాటికి ఆయన్ని పెడనకు షిఫ్ట్ చేశారు. 2009లో జోగి రమేశ్ కాంగ్రెస్ తరపున అదే పెడన నుంచి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లోనూ విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకోగలిగారుఇక 2024 ఎన్నికల్లో అటు మొదటి సారి వైసీపీ నుంచి పోటీ చేసిన మైలవరం, రెండో సారి పోటీ చేసిన పెడన కాకుండా జగన్ ఆయన్ని పెనమలూరుకు షిఫ్ట్ చేశారు. అక్కడ ఓడిపోయిన జోగి రాజకీయ భవితవ్యం ఏంటనేది ఆయనకే అర్థం కాకుండా తయారైందంట. జగన్ ఆయనకు మూడు సార్లు మూడు చోట్ల నుంచి టికెట్ ఇచ్చినా ఒక్కసారే గెలిచిన ఆయన ఇప్పుడు పొలిటికల్‌గా క్రాస్‌రోడ్స్‌లో నిలబడ్డారు. ఓటమి తర్వాత వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలతో జోగి అటు వైసీపీలో కొనసాగే పరిస్థితి లేక.. ఇటు కూటమి పార్టీల వైపు చూడలేక దిక్కులు చూడాల్సి వస్తుందంట.ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జోగి రమేష్ తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రదర్శించిన దూకుడుకి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు, అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో జోగి కుటుంబంపై ఆరోపణలు రావడం, జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ని అరెస్టు చేయడం జోగి రాజకీయ భవిష్యత్తున ఒక్క కుదుపు కుదిపింది. ఒక వైపు కుమారుడి అరెస్టు., మరో వైపు జోగి రమేష్ ను విచారణ పేరుతో స్టేషన్ల రోజుల చుట్టూ తిప్పడం లాంటి పరిమాణాలు ఆయన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయంట.జోగి రమేష్ పొలిటికల్‌గా సర్వైవ్ కాలేక ఇటు పార్టీలో యాక్టివ్ అవ్వలేక సతమతం అవుతుండటంతో .. ఆయన భవిష్యత్తులో అయినా రాజకీయంగా యాక్టివ్ అవ్వడం కష్టమే అన్న చర్చ వైసీపీ వర్గాల్లోనే పెద్ద ఎత్తున నడుస్తోందంట. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సమయం సందర్భం లేకుండా అటు టీడీపీ, జానసేన పార్టీలని ,లోకేష్, పవన్ కళ్యాణ్‌లను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించారు జోగి రమేశ్. అంతేనా తన అనుచరగణంతో వెళ్లి ఏకంగా తాడేపల్లిలోని చంద్రబాబునాయుడు నివాసంపై దాడికి ప్రయత్నించారు. ఇక కోర్టు స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా తన కొడుకు పేరట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.అప్పటి అరాచకాలకు సంబంధించి జోగి ఫ్యామిలీ విచారణలకు ఎదుర్కొంటూ కేసుల చట్రంలో ఇరుక్కుంది. ఏపిలో వైసిపి ఓటమి తరువాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ అధ్యక్షుడు జగన్ కంటే జోగి రమేష్ పొలిటికల్‌గా మొదట టార్గెట్ అయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీని పల్లెత్తు మాట అన్నా కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన జోగి రమేశ్ ఇప్పుడు కేసుల భయంతో అనూహ్యంగా సైలెంట్ అవ్వడంతో భవిష్యత్తులో అయినా జోగి రమేష్ అజ్ఞాతాన్ని వీడతారా లేదా అనే చర్చ పెద్ద ఎత్తున నడుస్తోంది.రెండు నియోకవర్గాల మారి ఇప్పుడు సొంత నియోజకవర్గం అయిన మైలవరం వైసీపీ ఇన్చార్జ్ బాధ్యతలు కట్టబెట్టినా కూడా జోగి సైలెంట్ గానే ఉంటున్నారు. ఒక దశలో పార్టీ మారతారని ప్రచారం జరిగినా ఆయన ఖండించలేదు. అసలు మైలవరం సెగ్మెంట్లో బయట కనిపించడమే మానేశారు. జరిగింది ఏదో జరిగింది కేసులు అందరిపై నమోదు చేశారు. అలా అని సైలెంట్ గా ఉంటే ఎలా అనే చర్చ వైసీపీలో నడుస్తుంది. కేసులు పెట్టిన తరువాత బయట అడుగు పెడితే మరిన్ని ఇబ్బందులు తెచ్చి పెట్టుకోవడం ఎందుకనే భావనలో ఉన్నారట జోగి. పార్టి తరఫున మీడియా సమావేశం పెట్టమని అడిగినా నిరాకరిస్తున్నారంట.

# ఎడమవైపు పడుకుని నిద్రపోతే ఏం జరుగుతుందో తెలుసా..?



ఎడమవైపు తిరిగి పడుకోవడం మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. ఇది ఒక సరళమైన మార్పు అయినప్పటికీ, దీని వల్ల మన ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం ఉంటుంది. ఎందుకు ఎడమవైపు తిరిగి పడుకోవడం ముఖ్యం? మన శరీరంలోని అనేక అవయవాలు ఎడమ వైపున ఉన్నాయి. ముఖ్యంగా గుండె ఎడమ వైపున ఉంటుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గుండెకు రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. "ఎవ్వరూ తగ్గట్లేదు– లోక్‌సభ నిరవధిక వాయిదా" ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు: ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గుండెకు రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది.లింఫాటిక్ వ్యవస్థ శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల లింఫాటిక్ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. గర్భిణీ స్త్రీలు ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గర్భాశయానికి రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది.ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల మెదడుకు రక్త ప్రసరణ సులభతరం అవుతుంది. దీని వల్ల మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ముఖ్యమైన విషయాలు: ప్రతి ఒక్కరి శరీరం ఒకటి కాదు. కాబట్టి ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల అందరికీ ఒకే రకమైన ఫలితాలు ఉండవు.ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే, నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం ఉన్నప్పటికీ, ఇది ఒక సమగ్రమైన ఆరోగ్య పద్ధతి కాదు. ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, తగినంత నిద్ర పోవడం వంటివి చాలా ముఖ్యం. ఒటలవతీబితిబవఎవనిబి ముగింపు: ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ఇది ఒక సరళమైన మార్పు అయినప్పటికీ, దీని వల్ల మన ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం ఉంటుంది. కాబట్టి, ఈ సరళమైన అలవాటును అలవర్చుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# పాము విషాన్ని తీసే మొక్క గురించి మీకు తెలుసా...?



పాము విషం అనేది పాములు తమ శత్రువులను చంపడానికి లేదా వేటాడటానికి ఉపయోగించే ఒక సంక్లిష్టమైన ప్రోటీన్ మిశ్రమం. ఇది పాము జాతి, ఆహారం మరియు నివాస స్థలం వంటి అనేక కారకాలపై ఆధారపడి విభిన్నంగా ఉంటుంది. అయితే ఈ రోజుల్లో ఆధునిక వైద్యం ద్వారా పాము కాటుకు చికిత్స అందిస్తున్నారు , కానీ గతంలో ఆకులతో పాము కాటుకు విరుగుడు అందించేవారు. పాము విషాన్ని తీసే మొక్క అనేది ఒక ప్రాచీన నమ్మకం. అనేక సంస్కృతులలో, వివిధ మొక్కలకు పాము విషానికి ప్రతివిషంగా పేరు ఉంది. అయితే, వైజ్ఞానికంగా నిరూపితమైన ఏ మొక్కనైనా పాము విషానికి ప్రత్యక్ష చికిత్సగా ఉపయోగించవచ్చని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. అయితే రెండు మొక్కలు మాత్రం పాము కాటు ప్రభావితాన్ని తగ్గిస్తాయి. బోడ కాకరకాయ మొక్కకు పాము విషాన్ని కంట్రోల్ చేసే సామర్థ్యం ఉంటుంది. ఈ మొక్క ఎక్కువగా వేడి, తేమతో కూడిన ప్రదేశాలలో మాత్రమే పెరుగుతుంది. బోడ కాకరకాయలు దొరికినప్పుడల్లా ఎక్కువసార్లు తింటూ ఉండాలి.అలాగే భారతీయ సంస్కృతిలో, నాగుపామును దేవుడిగా కూడా పూజిస్తారు. నాగుపాము విషానికి నాగదంతులను ప్రతివిషంగా భావిస్తారు. మరొక మొక్క, గరుడ ముక్కును కూడా పాము విషానికి ప్రతివిషంగా భావిస్తారు. అయితే వీటి వల్ల పూర్తిగా నయం అవుతుందని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. "చలికాలంలో అద్భుతం... ఈ పండు!" పాము కాటు వచ్చినప్పుడు చేయవలసినవి: పాము కాటు వచ్చిన వెంటనే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.పాము కాటు వల్ల కలిగే విషం శరీరంలో వేగంగా వ్యాపిస్తుంది కాబట్టి, ప్రశాంతంగా ఉండటం చాలా ముఖ్యం.కాటు వేసిన భాగాన్ని కదలకుండా ఉంచడం వల్ల విషం శరీరంలో వ్యాపించడం తగ్గుతుంది.పాము కాటుకు స్వయంగా చికిత్స చేయడానికి ప్రయత్నించవద్దు. ఇది ప్రమాదకరం. పైన పేర్కొన్న మొక్కల చిత్రాలు సూచనార్థకమైనవి. పాము కాటు వచ్చినప్పుడు, ఈ మొక్కలను ఉపయోగించడం వల్ల ఏదైనా ప్రయోజనం ఉంటుందని భావించవద్దు.పాము విషాన్ని తీసే మొక్క అనేది ఒక పురాణం మాత్రమే. పాము కాటు వచ్చినప్పుడు, తక్షణ వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం.

# వేగంగా బరువు తగ్గేందుకు వాటర్ థెరపీ.. ఇలా ట్రై చెయ్యండి!

బరువు తగ్గడం కోసం చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే బరువు తగ్గడంలో నీళ్లు ఎంతగానో దోహదం చేస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. నీళ్లు అధికంగా తాగడం వల్ల బరువు తగ్గుతారని చెబుతున్నారు. అయితే నీళ్ళని ఏ విధంగా తాగాలి? ఏ విధంగా నీటిని తాగితే మనం బరువును తగ్గించుకోగలుగుతామో ఒకసారి చూద్దాం. నీళ్ళను ఇలా తాగితే బరువు తగ్గుతారు మనకు ఆకలి అనిపించిన ప్రతిసారి శరీరం ఆహారాన్ని తీసుకోవాలని సూచించినట్టు కాదు. ఆకలిగా అనిపించినప్పుడు ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల ఎటువంటి క్యాలరీలు లేకుండా కడుపు నిండినట్టుగా ఉంటుంది. ఇది ఆకలిని అణిచివేస్తుంది. శరీరానికి కావలసిన తక్షణ శక్తిని కూడా ఇస్తుంది. ఇలా నీళ్లను తాగడం వల్ల కొంతమేరకు బరువును తగ్గవచ్చు . "చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే ఆహారాలు!" ఇలా నీళ్ళు తాగితే ఎక్కువ ప్రయోజనం ఇక నీళ్లను అధికంగా తీసుకుంటే ఒంట్లో ఉన్న క్యాలరీలు కరుగుతాయి. మన జీవక్రియ సాఫీగా సాగడానికి ఇది ఒక వ్యాయామం లాంటిది అంతే కాదు నీళ్లను అధికంగా తీసుకోవడం వల్ల



మూత్రపిండాలలో ఉన్న మలినాలు బయటకు వెళతాయి. పొట్ట ఉబ్బరం, గ్యాస్ సమస్య, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే నీళ్లను ఎక్కువగా తీసుకునేవారు గోరువెచ్చని నీళ్లను తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కొవ్వు కరగాలంటే ఇలా చెయ్యాలి అయితే నీళ్ల స్థానంలో కూల్ డ్రింక్స్ వంటివి తీసుకుంటే మాత్రం మళ్లీ బరువు పెరుగుతారు. కాబట్టి వాటిని దూరం పెట్టడం మంచిది. ఇక శరీరంలో పెరిగిపోయిన కొవ్వును కరిగించాలంటే తరచూ కాస్త గోరువెచ్చని నీళ్లను తీసుకోవడం మంచిది. ఇలా చేస్తే మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. ఇక వ్యాయామం చేసినప్పుడు కూడా శరీరం డిహైడ్రేషన్ కు గురవుతుంది. రాష్ట్రంలో ఈ జిల్లాలో రెండు రోజులు వర్షాలు । 5 నీళ్ళను ఎక్కువ తాగితే బోలెడు లాభాలు ఆ సమయంలో కూడా నీటిని తాగడం వల్ల మనకు కావలసిన తక్షణ శక్తి లభిస్తుంది. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల అవి లాలాజలాన్ని ఉత్పత్తి చేసి ఆహారం తొందరగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. మన శరీరం పోషకాలను గ్రహించేలా చేస్తాయి. మనం తాగే నీళ్లు మన రక్తంలో ఉండే చక్కర స్థాయిలను కూడా అదుపు చేస్తాయి. ఎక్కువగా చిరు తిండ్లు తినాలనే కోరికను నీళ్లు కంట్రోల్ చేస్తాయి. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "మూత్రపిండాలు సురక్షితంగా ఉంచే పండ్లు ఇవే!" నీళ్ళతో ఈ సమస్యలకు చెక్ స్వీట్స్ తినాలనే కోరికను నీళ్లు తగ్గిస్తాయి.

# టీ ని ఎక్కువగా మరిగించి తాగుతున్నారా? అయితే ఈ సమస్యలు తప్పవు!




టీ అనేది ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి ఇష్టమైన పానీయం. ఇది చల్లని వాతావరణంలో వెచ్చదనాన్ని ఇస్తుంది. అయితే, టీని ఎక్కువగా మరిగించి తాగితే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. టీని సరైన పద్ధతిలో తయారు చేయకపోతే దానిలోని పోషకాలు నశించడమే కాకుండా కొన్ని హానికరమైన రసాయనాలు కూడా విడుదల అవుతాయి. ఎక్కువగా మరిగించిన టీ తాగడం వల్ల కలిగే సమస్యలను వివరంగా చూద్దాం.. 1. పోషకాలు నశించడం: టీ ఆకుల్లో థీఫ్లేవిన్స్, థీరుబిజిన్స్, పాలీఫెనాల్స్ వంటి ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, టీని ఎక్కువగా మరిగించడం వల్ల ఈ పోషకాలు నశించిపోతాయి. ముఖ్యంగా థీఫ్లేవిన్స్, థీరుబిజిన్స్‌గా మారిపోతాయి, ఇవి అంతగా ప్రభావవంతమైనవి కావు. "ఎవ్వరూ తగ్గట్లేదు– లోక్‌సభ నిరవధిక వాయిదా" 2. చేదు రుచి: టీని ఎక్కువగా మరిగిస్తే అది చేదుగా తయారవుతుంది. టీ ఆకుల్లో టానిన్లు ఉంటాయి. వీటిని ఎక్కువగా వేడి చేస్తే టీ చేదుగా మారుతుంది. ఈ చేదు రుచి వల్ల చాలా మంది టీ తాగడానికి ఇష్టపడరు. 3. జీర్ణ సమస్యలు: ఎక్కువగా మరిగించిన టీలో టానిన్లు అధికంగా ఉండటం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. టానిన్లు కడుపులో ఆమ్లత్వాన్ని పెంచుతాయి, దీనివల్ల కడుపులో మంట, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా అల్సర్ ఉన్నవారు ఇలాంటి టీకి దూరంగా ఉండాలి. 4. పోషకాహార లోపం: ఎక్కువగా మరిగించిన టీని భోజనానికి ముందు లేదా వెంటనే తాగితే, ఆహారంలోని ఐరన్‌ను శరీరం గ్రహించడంలో ఆటంకం కలుగుతుంది. టానిన్లు ఐరన్‌తో కలిసి కరగని సమ్మేళనాలను ఏర్పరుస్తాయి, దీనివల్ల శరీరం ఐరన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదు. ఇది రక్తహీనతకు దారితీస్తుంది. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "జగన్ ను చంద్రబాబే కాపాడుతున్నారా ? తిరుగులేని సాక్ష్యం..!" 5. నిద్రలేమి: టీలో కెఫైన్ ఉంటుంది. ఇది ఒక ఉత్తేజపరిచే పదార్థం. ఎక్కువగా మరిగించిన టీలో కెఫైన్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల నిద్రలేమి, ఆందోళన, గుండె దడ వంటి సమస్యలు వస్తాయి. రాత్రిపూట ఇలాంటి టీ తాగితే నిద్ర పట్టదు. 6. డీహైడ్రేషన్: టీ ఒక డైయూరెటిక్, అంటే ఇది శరీరం నుండి ఎక్కువ నీటిని బయటకు పంపుతుంది. ఎక్కువగా మరిగించిన టీని ఎక్కువగా తాగితే డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల శరీరం నీరసంగా, పొడిబారినట్లుగా అనిపిస్తుంది. 7. కడుపు నొప్పి మరియు వికారం: కొంతమందికి ఎక్కువగా మరిగించిన టీ తాగడం వల్ల కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు కూడా వస్తాయి. టానిన్లు కడుపులోని సున్నితమైన పొరను చికాకుపరచడం వల్ల ఇలా జరుగుతుంది. ఒతినవ "నేటి రాశిఫలాలు: ఈ రోజు ఈ రాశుల వారు పట్టిందా బంగారమే.. వారిలో మీరున్నారా!" 8. దంత సమస్యలు: ఎక్కువగా మరిగించిన టీలో ఆమ్లత్వం ఎక్కువగా ఉండటం వల్ల దంతాల ఎనామిల్‌కు హాని కలుగుతుంది. దీనివల్ల దంతాలు సున్నితంగా మారతాయి మరియు దంతక్షయం వచ్చే అవకాశం ఉంది. 9. రక్తపోటు: ఎక్కువగా మరిగించిన టీలో కెఫైన్ అధికంగా ఉండటం వల్ల రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. అధిక రక్తపోటు ఉన్నవారు ఇలాంటి టీకి దూరంగా ఉండటం మంచిది. టీని ఎలా తయారు చేయాలి? టీని సరైన పద్ధతిలో తయారు చేస్తే దానిలోని పోషకాలను పొందవచ్చు మరియు దుష్ప్రభావాలను నివారించవచ్చు. నీటిని బాగా మరిగించి, ఆ తర్వాత కొద్దిసేపు చల్లారనివ్వాలి (సుమారు 80–90 డిగ్రీల సెల్సియస్). టీ ఆకులను నీటిలో 3–5 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉంచకూడదు. టీని మళ్ళీ మళ్ళీ వేడి చేయకూడదు. పాలు లేదా నిమ్మరసం కలుపుకోవచ్చు. ఇది టానిన్ల ప్రభావాన్ని తగ్గిస్తుంది. టీని ఎక్కువగా మరిగించడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కాబట్టి, సరైన పద్ధతిలో తయారు చేసిన టీని మితంగా తీసుకోవడం మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సమతుల్య ఆహారం, తగినంత వ్యాయామం కూడా చాలా ముఖ్యం.

# చలికాలంలో అద్భుతం... ఈ పండు!

సృష్టిలో మనకు భగవంతుడు అనేక రకాల పండ్లను సృష్టించి ఇచ్చాడు. ఇవి కాలానుగుణంగా అందుబాటులోకి వస్తుంటాయి. ఏ కాలానికి ఆ కాలంలో దొరికే పండ్లను తినాలని వైద్యులు కూడా చెబుతుంటారు. ప్రస్తుతం శీతాకాలం కావడంతో ఈ కాలంలో తినేపండ్లు చాలావున్నాయి. వాటిల్లో ప్రధానమైనది బొప్పాయి పండు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. ఇందులో విటమిన్ ఎ, సి, ఇ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్‌తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి కావాల్సిన అన్ని విటమిన్స్, మినరల్స్‌ను అందిస్తాయి. బొప్పాయి పండు ప్రయోజనాలు బొప్పాయిలోని పెప్సిన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బొప్పాయిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుగుపరుస్తాయి. బొప్పాయిలోని బీటా కెరోటిన్ కళ్ళ ఆరోగ్యానికి చాలా మంచిది. బొప్పాయిలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. బొప్పాయిలోని యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయి. "చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే ఆహారాలు!" బొప్పాయిని ఎలా తీసుకోవాలి? నేరుగా పండుగా తినవచ్చు. బొప్పాయి జ్యూస్ తాగొచ్చు. కొందరు సలాడ్‌లో కలిపి తింటారు. అలాగే స్మూతీలో కలిపి తాగవచ్చు. కొన్ని వంటల్లో కూడా బొప్పాయిని ఉపయోగిస్తారు. అతిగా పచ్చి బొప్పాయిని తినడంవల్ల జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. అలర్జీ ఉన్నవారు బొప్పాయిని తినడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. పోషకాల నిధిలాంటి బొప్పాయిని రోజువారి ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. చల్లని వాతావరణంలో దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి లోపం తీరుతుంది. తద్వారా జీర్ణక్రియ బాగుంటుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో 200 గ్రాముల బొప్పాయిని తినమని యోగా గురువులు, ఆయుర్వేద వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇలా తినడంవల్ల శరీరానికి సంపూర్ణ పోషణ అందుతుంది. శరీరానికి శక్తిని అందిస్తుంది. పోషకాల లోపాన్ని తగ్గిస్తుంది.






# 6 దేశాలు.. 25 నగరాలు...

# సూపర్ స్టార్ మూవీ అరుదైన రికార్డ్



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ సూపర్ హిట్ మూవీ 'లూసీఫర్' కి సీక్వెల్ రూపొందుతోంది. మొదటి పార్ట్‌కి దర్శకత్వం వహించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సీక్వెల్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ ముగించిన మేకర్స్ ప్రమోషన్స్ పనుల్లో బిజీ అయ్యారు. వచ్చే నెలలో విడుదల కాబోతున్న ఈ సినిమా గురించి మీడియా వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. సాధారణంగా మోహన్‌లాల్ సినిమా వస్తుందంటే మలయాళ సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. అంచనాలు భారీగా ఉంటాయి. ఆ అంచనాలను తగ్గకుండా ఈ సినిమా ఉంటుంది అంటూ దర్శకుడు పృథ్వీ రాజ్ సుకుమారన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో రూపొందించినట్లు చెప్పుకొచ్చారు. తాజాగా సినిమా గురించి మరో ఆసక్తికర వార్త ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సినిమాను 6 దేశాల్లో చిత్రీకరించినట్లుగా మేకర్స్ చెబుతున్నారు. అంతే కాకుండా ప్రపంచంలోని ప్రముఖ నగరాల్లో ఈ సినిమా షూటింగ్ జరిగిందని చెబుతున్నారు. 25 ప్రముఖ నగరాల్లో ఈ సినిమా షూటింగ్‌ను జరిపిన కారణంగా అరుదైన ఘనత దక్కిందని మలయాళ సినీ ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 6 దేశాల్లో, 25 నగరాల్లో సినిమా షూటింగ్ జరగడం అనేది మలయాళ సినిమా చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ఈ సినిమా కథ రీత్యా అంత భారీ ఎత్తున షూట్ చేయాల్సి వచ్చిందని మేకర్స్ చెబుతున్నారు.. లూసిఫర్ సినిమా మలయాళ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా ఇతర భాషల్లోనూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. మోహన్‌లాల్ పోషించిన పాత్రను తెలుగులో చిరంజీవి పోషించి గాడ్ ఫాదర్‌గా రీమేక్ చేయడం జరిగింది. లూసీఫర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంటే గాడ్ ఫాదర్ మాత్రం ఆశించిన స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేదు. దాంతో లూసీఫర్ సీక్వెల్‌ను రీమేక్ చేసే ఆలోచన మెగాస్టార్ చిరంజీవి చేయక పోవచ్చు అని తెలుస్తోంది. మోహన్ లాల్‌కి ఎలాగూ తెలుగులో ఒక గుర్తింపు ఉంది. సినిమాకు పాజి టివ్ టాక్ వస్తే కచ్చితంగా ప్రేక్ష కులు సినిమాను చూసే అవకాశాలు ఉంటాయి. అందుకే తెలుగులోనూ డబ్ చేసి విడుదల చేస్తారని తెలుస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందిన లూసీఫర్ సినిమాను మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. దాదాపు ఆరు వారాల సమయం విడుదలకు ఉంది. దాంతో మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో ప్రమోట్ చేయడం కోసం ప్లాన్ చేస్తున్నారు. లూసీఫర్ కి అన్ని భాషల్లోనూ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన దక్కింది. చిరంజీవి గాడ్ ఫాదర్ కంటే ముందు మోహన్‌లాల్ లూసీఫర్ తెలుగు డబ్బింగ్ వర్షన్ అందుబాటులో ఉంది. ఆ సమయంలో చాలా మంది లూసీఫర్‌ను తెలుగులో చూసిన దాఖలాలు ఉన్నాయి. అందుకే లూసీఫర్ సీక్వెల్ ఎల్ 2 : ఎంపురాన్ కి మంచి స్పందన దక్కే అవకాశాలు ఉన్నాయి.

# తండేల్ చూసిన నాగార్జున..

# అవుట్‌పుట్‌పై ఏమన్నారంటే..

యువసామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. డిఫరెంట్ హై ఎమోషనల్ డ్రామాతో కూడిన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా పై అంచనాలు భారీగా పెరిగాయి. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని చందూ మొండేటి తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ సినిమాపై అద్భుతమైన హైప్ క్రియేట్ చేయగా, ట్రైలర్‌కు కూడా భారీ రెస్పాన్స్ వచ్చింది. అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా ప్రస్తుతం విడుదలకు ముందు మంచి ప్రమోషన్ తో పాజిటివ్ హైప్ క్రియేట్ చేసుకుంటోంది. సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతుండగా, ఇటీవలి సినిమాను చూసిన టాప్ సెలబ్రెటీల నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. నాగ చైతన్యకు ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా మారింది. ఆయన ఈ సినిమాలో పూర్తిగా కొత్త లుక్‌తో, మత్స్యకారుడి పాత్రలో కనిపించబోతున్నాడు. సినిమా కథాంశం నిజజీవితంలోని సంఘటనల ఆధారంగా ఉండటంతో ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా తండేల్ స్పెషల్ స్క్రీనింగ్‌కి టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున హాజరయ్యారు. మంగళవారం అన్నపూర్ణ స్టూడియోలో ప్రివ్యూను వీక్షించిన ఆయన సినిమా అవుట్‌పుట్‌పై పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సినిమా భావోద్వేగాలతో నిండిపోయి ఉందని, యాక్షన్, డ్రామా, రొమాన్స్ అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా మిళితమైన మంచి సినిమా అని ప్రశంసించినట్లు సమాచారం. సూపర్ స్టార్ మూవీ అరుదైన రికార్డ్ ముఖ్యంగా నాగ చైతన్య పాత్రకు, సాయి పల్లవి నటనకు నాగార్జున ఫిదా అయ్యారని టాక్. ఇప్పటికే ఈ సినిమాపై టాలీవుడ్ నుంచి



అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆ మధ్య నిర్మాత అరవింద్ కూడా సినిమాను చూసి మెచ్చుకోగా, తమిళ హీరో కార్తి, బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ థండేల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది సినిమా పట్ల ఉన్న భారీ అంచనాలకు నిదర్శనం. ఇప్పుడు నాగార్జున సినిమా చూసి సంతోషంగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వడంతో, ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. డీఎస్పీ సంగీతం ఈ చిత్రానికి మరో ప్రత్యేక ఆకర్షణ. ఇప్పటికే విడుదలైన పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. సినిమా విడుదలకు ముందే భారీ బజ్ తెచ్చుకున్న తండేల్, థియేటర్లలో భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. నాగ చైతన్య కెరీర్‌లో ఇది అత్యంత ముఖ్యమైన సినిమా కావడంతో, ఈ సినిమా విజయం అతనికి మరింత క్రేజ్ తీసుకురావడం ఖాయం. ఫిబ్రవరి 7న ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

# నాని 'జెండా పై కపిరాజు' హీరోయిన్ పెళ్లి!



దక్షిణాదిన నాలుగు ప్రధాన భాషల్లో నటించింది పార్వతి నాయర్. నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంలో పలు చిత్రాలతో పాపులరైన ఈ బ్యూటీ ఇప్పుడు పెళ్లితో జీవితంలో సెటిలవుతోంది.పార్వతి నాయర్, చెన్నైకి చెందిన వ్యాపారవేత్త అశ్రిత్ అశోక్‌ను వివాహం చేసుకోనుంది. వారి బంధాన్ని ఇరు కుటుంబాలు ఆమోదించాయి. నిశ్చితార్థ వేడుక ఇటీవల చెన్నైలో జరిగింది. మెహందీ , హల్దీ సహా ప్రీవెడ్డింగ్ వేడుకలు ఫిబ్రవరి 6న చెన్నైలో ప్రారంభం కానున్నాయి. పార్వతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో నిశ్చితార్థ ఫోటోలను షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. ఓ కార్యక్రమంలో కలిసాక మాటలు కలిసాయని ఇప్పుడు ప్రేమలో ఉన్నామని పార్వతి వెల్లడించారు. కొన్ని నెలల పాటు ఈ జంట డేటింగ్ సాగింది. చెన్నైలో మలయాళం, తెలుగు సంప్రదాయాలను అనుసరించి తల్లిదండ్రుల ఆమోదంతో వివాహం చేసుకుంటున్నామని, వివాహానంతర వేడుకలు కేరళలో జరుగుతాయని నాయర్ వెల్లడించారు. అయితే పార్వతి నాయర్ వివాహ తేదీని ఇంకా ప్రకటించలేదు. ఖీవజీట – 6 ... సూపర్ స్టార్ మూవీ అరుదైన రికార్డ్ కమల్ హాసన్ –ఉత్తమ విలన్, గౌతమ్ మీనన్ యెన్నై అరిందాల్ (ఎంతవాడు కానీ– అనుష్క), ఎంగిట్ట మోతాతే, నిమిర్ వంటి చిత్రాలలో తన నటనతో మెప్పించింది. దళపతి విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'ది గోట్'లో కూడా ఒక చిన్న పాత్ర పోషించింది. 2025 ఫిబ్రవరి 7న విడుదల కానున్న 'అలంబన' చిత్రంలో పార్వతి కీలక పాత్ర పోషించారు. పెళ్లి తర్వాత నటిస్తుందా లేదా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.



# రాధే శ్యామ్ సినిమా వల్లే ఆ అవకాశమొచ్చింది: పూజా హెగ్డే

నాలుగేళ్ల ముందు వరకు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డ గత రెండేళ్లుగా వరుస ఫ్లాపులతో సతమతమవుతుంది. బాలీవుడ్ లో సెటిల్ అవుదామనుకుని తెలుగులో వచ్చిన ఆఫర్లను కొన్ని కాదనుకోవడం, తర్వాత తను నటించిన సినిమాలు ఫ్లాప్ అవడంతో అమ్మడికి తెలుగులో అవకాశాలు రావడం తగ్గిపోయాయి. రీసెంట్ గా బాలీవుడ్ సినిమా దేవాతో ప్రేక్షకుల్ని పలకరించిన పూజా ఆ సినిమాతో మరో ఫ్లాపును మూటగట్టుకుంది. ఇదిలా ఉంటే అమ్మడు తమిళంలో స్టార్ హీరో సూర్య సరసన రెట్రో సినిమాలో ఛాన్స్ అందుకున్న విషయం తెలిసిందే. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తి చేసుకుంది. సౌత్ లో అవకాశాలు లేని టైమ్ లో వచ్చిన రెట్రో ఛాన్స్ ను గట్టిగా వాడుకోవాలని పూజా ఈ సినిమా కోసం చాలా కష్టపడుతుంది. ఓ రకంగా చెప్పాలంటే ఇలాంటి టైమ్ లో పూజా సూర్య సరసన అవకాశం అందుకోవడమంటే అదృష్టమనే చెప్పాలి. అయితే ఈ అదృష్టం తనకెలా దక్కిందో పూజా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. రెట్రోలో తనకు ఛాన్స్ రావడం గురించి మాట్లాడుతూ ఈ అవకాశం రావడానికి కారణం రాధే శ్యామ్ సినిమా అని చెప్పింది పూజా. రాధే శ్యామ్ సినిమాలో తన ఎమోషనల్ సీన్స్ చూసి డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమా కోసం తనను ఎంపిక చేశారని తెలిపింది. రెట్రోలో తన పాత్ర చాలా భిన్నంగా ఉంటుందని, ఇందులో కూడా చాలా ఎమోషనల్ సీన్స్ ఉన్నాయని పూజా ఈ సందర్భంగా వెల్లడించింది. సూపర్ స్టార్ మూవీ అరుదైన రికార్డ్ దీంతో పాటూ విజయ్ తో కలిసి చేస్తున్న సినిమా గురించి కూడా పూజా మాట్లాడింది. జన నాయకుడు సినిమాలో తాను కూడా భాగమవడం ఎంతో సంతోషంగా ఉందని, విజయ్ ఆఖరి సినిమా అనగానే ఏమీ ఆలోచించకుండా వెంటనే ఈ సినిమా ఒప్పుకున్నట్టు పూజా వెల్లడించింది. అయితే గతంలో వీరిద్దరూ కలిసి బీస్ట్ అనే సినిమాలో నటించిన విషయం తెలిసిందే. బీస్ట్ కూడా ఫ్లాప్ గానే నిలిచింది. ఇప్పుడు కోలీవుడ్ లో చేస్తున్న ఈ రెండు సినిమాలతో అయినా పూజా హిట్ ట్రాక్ ఎక్కుతుందేమో చూడాలి.



# చల్లటి బీరులో చెత్త,,,

కరీంనగర్, ఫిబ్రవరి 5, కూల్ కూల్ బీరు అందుకున్నాడు. ఫ్రెండ్స్ తో కూర్చున్నాడు. సినిమా స్టైల్ లో బీరు సీసా ఓపెన్ చేశాడు. ఇంకేముంది అతని నాలుక రపరపమంది. ఒక చుక్క గొంతులో వేసుకున్నాడు. ఏదో టేస్ట్ తేడాగా ఉండడంతో, మళ్లీ సీసాలో చూశాడు, ఇంకేముంది పరుగుపరుగున వైన్స్ షాప్ వద్దకు చేరుకున్నాడు. పాపం అంతలోనే ఏం జరిగిందని అనుకుంటున్నారా.. అయితే ఈ కథనం చదవాల్సిందే.ఓ యువకుడు ఆశగా బీరు సీసా కొనుగోలు చేసి చివరకు ఖంగుతిని, ఏకంగా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసేవరకు వెళ్లాడు. అంతలా ఆ బీరు ప్రియుడికి కోపం రావడానికి పెద్ద కారణమే ఉంది. అయితే సదరు వైన్స్ షాపు యజమాని ఇచ్చిన సమాధానంతో ఆగ్రహం వ్యక్తం చేసిన యువకుడు ఫిర్యాదు వరకు వెళ్లాడు. ఎట్టకేలకు అధికారులు కూడ ఆ బీరులోని కాస్త సేకరించి శాంపిల్స్ కు పంపించేందుకు సిద్ధమవుతున్నారుపెద్దపల్లి జిల్లా రంగం పల్లి లోని శ్రీ వెంకటేశ్వర వైన్స్ లో శ్రీనివాస్ అనే యువకుడు బీరు కొనుగోలు చేశాడు. స్నేహితులతో కలిసి తాగేందుకు సిద్ధమయ్యాడు. అంతలోనే బీరు లో ఉన్న చెత్తను గమనించి షాక్ కు గురయ్యాడు. అప్పటికే కొంత బీరు తాగిన యువకుడు స్థానిక వైన్స్ షాపు నిర్వాహకులను నిలదీశాడు.తమకు సంబంధం లేదని యాజమాని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారట. దీంతో శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. శాంపిల్ సేకరించి ల్యాబ్ పంపుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపినట్లు సమాచారం. జిల్లాలో తరుచూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటుండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమా న్యాలపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.ఒకటి కాదు రెండు కాదు ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు కోకొల్లలు వస్తున్నాయని బీరు ప్రియులు ఆరోపిస్తున్నారు. మరి తయారీలో తేడా జరుగుతోందా? లేక మరెక్కడైనా తప్పు జరుగుతుందా అన్నది ఎక్సైజ్ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. రానున్నది ఎండాకాలం. బీర్లకు గిరాకీ ఎక్కువ. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కూడ, నాణ్యతా ప్రమాణాలు పాటించని బీర్ల యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికైనా బీరు త్రాగే వారు తస్మాత్ జాగ్రత్త.. ఒకసారి చెక్ చేయండి.. లేకుంటే ప్రాణాలు పోతాయని హెచ్చరిస్తున్నాడు శ్రీనివాస్.

# వైరా మండలం లో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఆదేశించినా

కొనుగోలు లేదు

రైతులు నిరసన

వైరా ,వైరా మండలం లో విప్పలమడక, సిరిపురం గ్రామాలలో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు ప్రకటించిన అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం వైరా మండలం విప్పల మడక గ్రామం లో ధాన్యం రాశులు వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి 31 వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది చివరి తేదీ గడువు కంటే నాలుగు రోజుల ముందుగానే కొనుగోలు నిలుపుదల చేశారు అని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు అలస్యం కావడం వల్ల వరి కోతలు జనవరి రెండవ వారం లోకూడా జరిగాయి అని అన్నారు. మిగిలిన ధాన్యం కొనుగోలు సమస్య పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దృష్టి కి రైతులు తీసుకువచ్చారు అని ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అధికారులను రెవెన్యూ మంత్రి అందేశించిన ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు ,మరో వారం రోజులు ధాన్యం కొనుగోలు గడువు ఇచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి, ఎస్ కె జానిమియా, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్ రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు, రైతులు పాల్గొన్నారు

# హైదరాబాద్ ఎల్బీ నగర్‌లో దారుణం..

గోడకూలి ముగ్గురు మృతి

హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న ఓ హోటల్ సెల్లార్‌లో తవ్వకాలు చేపడుతుండగా గోడ కూలింది. ఈ ఘటనలో ముగ్గురు కూలీలు మట్టిపెడ్డల కింద పడి మరణించగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది స్పాట్‌కి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. గాయపడిన వ్యక్తిని శిథిలాలు తొలగించి బయటకు తీశారు. చికిత్స కోసం కామినేని ఆసుపత్రికి తరలించారు. మృతులు బీహార్‌కి చెందిన వారుగా గుర్తించారు. చనిపోయిన వారిలో ఒకరి మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది బయటకు తీశారు. మరో ఇద్దరి మృతదేహాలను బయటికి తీసేందుకు శిథిలాలను తొలగిస్తున్నారు.



# ఉచిత ఇసుక పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులు

నిజమైన లబ్దిదారులకు ఉచిత ఇసుక అందే వరకు పోరాటం చేస్తాం

మన సంపద సరిహద్దులు దాటి పొరుగు రాష్ట్రాలకు తరలి పోకూడదన్నదే ప్రధాన ఉద్దేశ్యం

చెక్ పోస్టులు, ఇసుక రీచ్ ల పరిశీలనలో - సిపిఐ

జగ్గయ్యపేట ఫిబ్రవరి 5, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో పలు ఇసుక రీచ్ లు మరియు సరిహద్దు చెక్ పోస్ట్ లను యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ నాయకత్వాన సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో గల ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక రీచ్ లను పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా లింగాల,కన్నెవీడు,ఇందుగపల్లి,మల్కాపురం,గండ్రాయి గ్రామాల మీదుగా ఇందుగపల్లి ఇసుక రీచ్ ని వారు మరియు గండ్రాయి,నేషనల్ హైవే 65 పై వద్ద గల సరిహద్దు చెక్ పోస్ట్ లను పరిశీలించడం జరిగింది. జగ్గయ్యపేట పట్టణంలో గల సిపిఐ పార్టీ పిల్లలమర్రి భవన్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పథకాని ప్రవేశ పెట్టారు. దీనిలో యన్.టి.ఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక రీచ్ ల నుండి ఉచిత ఇసుకను కొందరు నాయకులు వారి అనుచరులు కలిసి సరిహద్దు రాష్ట్రానికి అక్రమంగా ఉచిత ఇసుకను తరలిస్తున్నారని, జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ పరిధిలో ఇప్పటికే 55 కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీసు వారు పెరుకొనటమే మా పోరాటానికి నిదర్శనం అని అన్నారు. ఆ సందర్భంలో సరిహద్దు ప్రాంతంలో ఉన్న గండ్రాయి చెక్ పోస్ట్ ల వద్ద భూభారి గేట్లు నిరుపయోగంగా ఉన్నాయని, ఉన్న ఒక్క సిసి కెమెరా పనిచేయకపోతే అక్రమ రవాణా సుసాధ్యం అవుతుందని, దీని పైన పోలీసు శాఖ దృష్టి పెట్టాలని అన్నారు. నేషనల్ హైవే 65 పై చెక్ పోస్ట్ వద్ద గల నిఘా నేత్రలు వాహనాలను చూడాలే తప్ప,భూమి వైపు చూడటం సరికాదన్ని ,మరింతగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఉచిత అక్రమ రవాణా నివారించడానికి అవసరమైతే అఖిల పక్షం ఏర్పాటు చేసి, అక్రమార్కుల భరతం పట్టాలని అన్నారు. కమ్యూనిస్టులు ప్రజల కోసం పనిచేసే వారేని,ప్రజల సహకారంతో ప్రజా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలలో సహజ వనరులను ఎవ్వరు దోపిడి చేసిన సిపిఐ సహించదని, ప్రస్తుతం సిపిఐ పోరాటం వల్ల అక్రమ రవాణా ఆగిందని,భవిష్యత్తు లో ఇసుక అక్రమ రవాణాని ఎవ్వరు చేస్తున్న సిపిఐ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మరియు జిల్లా సిపిఐ నాయకులు బుట్టి రాయప్ప, జిల్లా భవన నిర్మాణ కార్యదర్శి సోనా రాజు, జిల్లా ఏవైయఫ్ అధ్యక్ష, కార్యదర్శి కరిసే మధు,లంకా గోవింద రాజులు,సామాజిక కార్యకర్త పల్లేటి కౌమిది,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గోడెల జనార్ధన్,జగ్గయ్యపేట నియోజకవర్గ,పట్టణ సిపిఐ నాయకులు షేక్ అనదుల్లా,బోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు,వై భాను, వత్సవాయి మండలం కార్యదర్శి షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్... వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు..

బడ్జెట్ కెటాయింపు పట్ల గంగాధర మండల బీజేపీ నాయకుల హర్షం

చొప్పదండి ఫిబ్రవరి 5, బీజేపీ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకనీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యమని అన్నారు. 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త అని తెలిపారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులనుప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ జిల్లా కోశాధికారి వైద రామాంజం మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగానిధులుకేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని,బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు ,కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫియా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు కోల అశోక్,సదాల భాస్కర్, బొమ్మ కంటి రాజిరెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్,సుద్దాల రవీందర్ రెడ్డి,సర్వ శీను,తాళ్ల రాజశేఖర్ రాజేంద్రప్రసాద్,హర్ష రాజు,వొడ్నాల రాజు,ప్రణయ్,ప్రభాకర్ రెడ్డి,మహేష్ భార్గవ్,కట్ల వెంకటేష్,కుమార్ కొమురయ్య,అనిల్ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు....

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు

ఖమ్మం,ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చు విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన నదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులు బిజ్జం. వెంకటరామిరెడ్డి

ప్రధాన కార్యదర్శి జి. ప్రవీణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 5,బూర్గంపాడు మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపాడు లోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో జరిగిన సమా వేశానికి సీనియర్ పాత్రికేయులు తోకల మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బిజ్జం. వెంకటరామిరెడ్డి( సాక్షి), ప్రధాన కార్యదర్శిగా జి.ప్రవీణ్ కుమార్ ( వెలుగు), కోశాధికారి గా గోడపర్తి .రాంబాబు (వార్త ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులు గా తోకల. మోహన్ రావు, గౌరవ సలహాదారు లుగా కొండారెడ్డి, అజ్మీర వెంకన్న, ఉపాధ్యక్షు లుగా మారుడి. చంద్రశేఖర్ రెడ్డి, మందపాటి. వెంకటరెడ్డి, రాము, సహాయ కార్యదర్శులుగా గొట్టేముక్కల. అన్వేష్ రాజ్, పల్లంటి రమేష్, ఎన్నుకున్నారు. అదేవిధంగా ఆర్గ నైజింగ్ సెక్రట రీ బర్ల జోష్, ప్రచార కార్యదర్శి తేజవత్. గాంధీ, కమిటీ సభ్యులుగా జక్కిరెడ్డి. మల్లారెడ్డి, పోలిన రామకృష్ణ, చారి, దుద్దుకూరి మురళీకృష్ణ, కం దుకూరి శ్రీనివాస చారి, మహేష్ లను ఎన్నుకు న్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం:

జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జం వెంకటరామి రెడ్డి, జి.ప్రవీణ్ కుమార్ లు అన్నారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల సాధన, ఇన్సూరెన్స్ ఏర్పాటు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టను న్నట్లు వారు పేర్కొన్నారు.

# వర్గీకరణ బిల్లు అమోదం సంతోషకరం

ఎమ్మెల్యే శంకర్

షాద్ నగర్,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ అసెంబ్లీ లో ముఖ్యమంత్రి చొరవతో ఎస్సి వర్గీకరణపై పెట్టిన బిల్లు అందరి ఆమోదం పొందడం సంతోషమన్నారు. అణగారిన కులాలు రాజకియంగా, సమాజికంగా ఎదగాలనే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచరన్నారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గౌరవిస్తుందన్నారు. అన్ని వర్గాల ఎదుగుదలనే సమాజానికి శ్రేయస్కారమన్నారు. తెలంగాణ లో మూప్పై ఏళ్లుగా ఎస్సి లు ఎదురు చూస్తున్న శుభదినం ఈ రోజు కాంగ్రెస్ ద్వారా వచ్చిందన్నారు. ఎస్సి ల కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పును స్వాగతిస్తూ ఎస్సి వర్గీకరణపై సభలో బిల్లు పెట్టామన్నారు. దేశంలో కాంగ్రెస్ పక్షాన ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఎస్సిలు వర్గీకరణ ను ఉపయోగించుకుని అన్ని రకాలుగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. క్యాంపు కార్యాలయం లో ఎస్సిలతో పాటు డప్పుల దరువులో ఎమ్మెల్యే స్వయంగా డప్పు వాయించి సంబరాలు చేసుకున్నారు.

# పట్టా భూమి గోడను కూల్చివేత

హైడ్రాపై మండిపడుతున్న బాధితులు

రంగారెడ్డి హైదరాబాద్ శివారు శంషాబాద్ లో హైడ్రాధికారులు బుధవారం ఉదయం చేపట్టిన ఓ ప్రహరీ కూల్చివేత పై బాధితులు భగ్గుమంటున్నారు. తమ పట్టా భూమిలో నిర్మించుకున్న ప్రహరీ గోడను అధికారులు ఏ విధంగా కూల్చివేస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పక్కన సర్వే నెంబర్ 601, 602 లోని తమ పట్టా భూమిలో ప్రహరీ గోడ నిర్మించుకుంటే హైడ్రా అధికారులు తమకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తెల్లవారుజామున కూల్చి వేశారని బాధితులు సురేందర్ రెడ్డి, రవీందర్

# డ్యాన్స్ చేస్తూ ఇంటర్ విద్యార్థిని గుండెపోటుతో మృతి

మహబూబాబాద్, సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యాద్దులకు వీడ్కోలు కార్యాక్రమంలో విషాదం నెలకొంది. స్కూల్లో మంగళవారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో మరిపెడ మండలం తానం చర్ల శివారు సపావట్ తండాకు చెందిన సపావట్ రోజా (16)ఇంటర్ .. వేదికపై డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజాను ఆసుపత్రికి తరలించారు. ఆమె అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు ఒక్క సరిగా శోక సంద్రం లో మునిగిపోయారు

# విశాఖ కేంద్రంగా రైల్వే జోన్...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 5 :ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది. విశాఖ రైల్వే అభివృద్ధికి చారిత్రాత్మక ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించింది. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా విశాఖ రైల్వే జోన్‌లో నాలుగు డివిజన్లు విశాఖపట్నం డివిజన్, విజయవాడ డివిజన్, గుంటూరు డివిజన్, గుంతకల్ డివిజన్ ఉంటాయి. ఈ మేరకు బుధవారం నాడు ఉత్తర్వులు సైతం జారీ చేసింది. వాల్తేరు రైల్వే డివిజన్‌ను కొనసాగిస్తూ, విశాఖపట్నం డివిజన్‌గా పేరు మార్చుతూ రైల్వే బోర్డు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష సాకారం చేయడంతో పాటు, రైల్వే ఉద్యోగుల్లో సందేశాలను తొలగించింది. 132 సంవత్సరాల చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌ను కొనసాగిస్తోంది కేంద్రం. వాల్తేరును "విశాఖపట్నం డివిజన్" గా పునర్ నామకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ కేంద్రం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం విశాఖ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుందన్నారు. ఈ 4 డివిజన్లతో విశాఖపట్నం రైల్వే మరింత బలోపేతం కానుంది. మెరుగైన మౌలిక వసతులు, రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ శ్రీభరత్ వివరించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ? నాలుగు ప్రధాన డివిజన్లు ఇవే..విశాఖపట్నం డివిజన్, విజయవాడ డివిజన్, గుంటూరు డివిజన్, గుంతకల్ డివిజన్విశాఖపట్నం రైల్వే అభివృద్ధికి కొత్త దిశవిశాఖపట్నం డివిజన్ ఏర్పాటుతో రైల్వే మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందనున్నాయని శ్రీ భరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మరింత మద్దతు వచ్చే అవకాశం ఉంది. దాంతో రానున్న రోజుల్లో విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు హబ్‌గా మారనుంది. రైల్వే ప్రాజెక్టుల వేగవంతమైన అమలు, కొత్త రైళ్ల ప్రవేశం, ఆధునికీకరణ ప్రణాళికలు, మెరుగైన ప్రయాణ అనుభవానికి ఇదొక కీలక పరిణామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి, సీఎం చంద్రబాబు కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భారత్‌కు చేరుకున్న అక్రమ వలసదారుల విమానం

అమృత్‌సర్ : అగ్ర రాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్ అధ్యక్షుడుగా రెండవ విడత బాధ్యతలు చేపట్టిన తరువాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంత మంది భారతీయులను వెనుకకు పంపిన విషయం విదితమే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి అడుగు పెట్టిన భారత పౌరులను అమెరికా ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దానితో 104 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయలుదేరిన అమెరికా సైనిక విమానం సి17 బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు అమృత్‌సర్‌లోని శ్రీ గురు రామ్‌దాస్‌జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. వారిలో 33 మంది



పంజాబ్ వారు కాగా, హర్యానా, గుజరాత్ నుంచి 33 మంది వంతున, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ నుంచి ముగ్గురు వంతున, చండీగఢ్ నుంచి ఇద్దరు ఉన్నారని అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి. సి17 విమానంలో 205 మంది అక్రమ వలసదారులు ప్రయాణిస్తున్నట్లు అంతకు ముందు వార్తలు తెలిపాయి. యుఎస్ ప్రభుత్వం వెనుకకు పంపిన అక్రమ భారత వలసదారుల మొదటి బృందం ఇది.

# ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండండి

### సానుకూల దృక్పథంతో వ్యవహరించండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):బాధ్యతలు స్వీకరించిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో లైఫ్ కోచ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్.రాంబాబు నిర్వహించిన స్ట్రెస్ మేనేజ్మెంట్, పాజిటివ్ థింకింగ్ పై జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకంగా ఉంటారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, క్రింది స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రభుత్వం జారీ చేస్తున్న సర్వీసులను మెరుగైన రీతిలో ప్రజలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా ఏదేని అంశం తనకు సంబంధించినది కాదని త్రోసిపుచ్చకుండా ప్రజలకు ఏ రీతిలో సర్వీసులు అందించగలవో ఆలోచించి మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సహ ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది ఉన్నతాధికారులతో సత్సంబంధాలు కలిగి షట్ చక్ర బంధంతో పనులు చేస్తే విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. గంభీరత్వానికి పోయి ప్రతికూల దృక్పథాలతో పనిచేస్తే ఆత్మసంతృప్తికి ఆటంకం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. తాము నిర్వహిస్తున్న విధులపై పట్టు సాధిస్తేనే ఉన్నత స్థితికి వెళ్లగలమని కలెక్టర్ సూచించారు. మనం చేసే ఉన్నతమైన ఆలోచననే ఫలితాలను తీసుకొస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం లైఫ్ కోచ్ అండ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్. రాంబాబు మానసిక ఒత్తిడి, శారీరిక ఒత్తిడి తగ్గించుకునే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. క్షమించే గుణం, కృతజ్ఞతా భావం, ఆహారపు అలవాట్లు, ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉంటే ఒత్తిడికి గురి కావాల్సిన ఆవశ్యకత ఏర్పడదన్నారు.

# భక్తుల టూరిజం కార్పొరేషన్ ప్రత్యేక ప్యాకేజీ

హైదరాబాద్,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ): ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రకటించింది. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/ తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52 సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, ఒడిశాలోని బ్రహ్మాపూర్, ఖుర్దారోడ్, భవనేశ్వర్, కటక్, భద్రక్, బాలేశ్వర్ స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఈ ప్యాకేజీలో గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. గయలో విష్ణుపాద ఆలయం, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు. ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమంలో మహా కుంభమేళా పుణ్యస్నానాలను ఆచరించడంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది. వాటి ట్రిప్‌ల సంఖ్యను పెంచుతోంది.

# వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం

### ఈ కేసులో నిందితుడి కుమారుడిపై కేసు

### పోలీసు అధికారులపైన కేసు ఫైల్


హైదరాబాద్,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ): మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిపై కేసు నమోదు అయ్యింది. అలాగే పలువురు పోలీసు అధికారులపైనా కేసు ఫైల్ అయ్యింది. వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కడప సెంట్రల్ జైల్లో ఉన్నప్పుడు జైల్లో చైతన్య తమను కలిసి మభ్యపెట్టినట్లు గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు దస్తగిరి. వివేకా కేసులో కేవలం బాధితుల ఒత్తిడి వల్ల అప్రూవర్‌గా మారి అపద్ధాలు చెప్పాల్సి వచ్చిందని.. చెప్పమని చైతన్య ఒత్తిడి తెచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా చేస్తే రూ.20 కోట్లు ఇస్తామని చైతన్య మభ్యపెట్టినట్లు అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా చైతన్య రెడ్డితో పాటు అప్పట్లో కేసు నమోదు చేయకుండా నిందితులకు సపోర్టు చేయమని తనపై ఒత్తిడి తెచ్చిన పోలీసు అధికారులపైనా దస్తగిరి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య, సెంట్రల్ జైలు సూపరెండెంట్ ప్రకాష్‌లపై పులివెందుల పోలీసులు ఇప్పుడు కేసు నమోదు చేశారు. కాగా.. 2023 నవంబర్‌లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న సమయంలో చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి తనను బెదిరించాడంటూ పలు మార్లు మీడియాకు తెలిపారు దస్తగిరి. అంతే కాకుండా సీబీఐ, జిల్లా ఎస్పీలకు కూడా ఫిర్యాదు చేశారు. మొత్తానికి దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదుపై ఎట్టకేలకు చైతన్య రెడ్డిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చైతన్య రెడ్డితో పలువురు పోలీసులు అధికారులపై కూడా కేసులు నమోదు అయ్యాయి. అయితే గతంలో దస్తగిరి ఫిర్యాదును తప్పుబట్టారు చైతన్య. కేవలం మెడికల్ క్యాంపు కోసమే జైలు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. తనతో పాటు జైలు అధికారులు, వైద్యాధికారులు ఉన్నట్లు తెలిపారు. తాను నిజంగా జైలుకు బెదిరించడానికే వెళ్లి ఉంటే అప్పుడే ఎందుకు ఫిర్యాదు చేయాలేదని అప్పట్లోనే చైతన్య రెడ్డి ప్రశ్నించారు. దస్తగిరిది అంతా క్రిమినల్ మైండ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. మరి ఇప్పుడు తాజాగా పోలీసులు కేసు నమోదు చేయడం పట్ల చైతన్య రెడ్డి ఏ మేరకు స్పందిస్తారో చూడాలి. మరోవైపు దస్తగిరిని బెదిరించారంటూ ఆరోపణలు ఎదుర్కుంటున్న చైతన్య రెడ్డికి గతంలో సుప్రీం కోర్టు నోటీసులు కూడా జారీ చేసింది.

# బలవంతంగా ఉద్యోగాలు పెరికివేస్తున్న ట్రంపం

### జాతీయ భద్రతతో కూడుకున్న సంస్థలకూ చోటు

### సిఐఎలో వ్యతిరేకులపై ట్రంప్ కొరడా

వాషింగ్టన్,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ): ఇటీవల ట్రంప్ ప్రకటించిన ప్యాకేజీలో భాగంగా ఉద్యోగం వదులుకుంటే వారికి 8 నెలల జీతాన్ని ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి మంగళవారం వరకు గడువు ఉంచారు. కానీ, ఈ ఆఫర్‌లో జాతీయభద్రతతో సంబంధం ఉన్న సంస్థలను నాడు చేర్చలేదు. కానీ, కొత్త సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ మాత్రం ఈ ఆఫర్‌లో సీఐఏ కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఈ ఆఫర్‌ను ఉద్యోగులకు తెలియజేశారా, లేదా అన్నదానిపైనా, అలాగే ఎవరెవరికి వర్తిస్తాయనే అంశాలపైనా స్పష్టత లేదు. ఈ క్రమంలో తనను ఇబ్బందిపెట్టిన డీప్‌స్టేట్‌ను ఏమాత్రం సహించనని గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన వాస్తవరూపం దాలుస్తోంది. ఏకంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌కు గుండెకాయ వంటి సీఐఏపై ట్రంప్ కొరడా ఝుళిపించారు. ఆ సంస్థలోని ఉద్యోగులకు బైఅవుట్ ఆఫర్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ విషయంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు సీఎన్ఎన్‌కు వివరాలు వెల్లడించారు. అమెరికాలో ప్రభుత్వోద్యోగుల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు ట్రంప్ కార్యవర్గం చేస్తున్న ప్రయత్నాల్లో ఇది కూడా ఒకటి. ఈవిషయాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. గత వారం అమెరికాలోని ది ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్



ఇంటెలిజెన్స్‌లోని కొందరు ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో భాగం కావాలని మార్గదర్శకాలు వెళ్లినట్లు సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. సీఏఐలోని కొందరు కీలక ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు డీప్‌స్టేట్‌లో భాగమయ్యారని ట్రంప్, ఆయన సన్నిహితులు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నారు. దీనికితోడు సీఐఏ సమాచార సేకరణ, విశ్లేషణలో కొన్ని విభాగాలు భారీగా ఖర్చు చేస్తున్నాయని కూడా భావిస్తున్నారు. మొత్తం అమెరికాలోనే ప్రభుత్వ ఉద్యోగులను తగ్గించేందుకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి గత నెల ఒక మెమో వెలువడింది. ఈమేరకు ఒక ఈ-మెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు.

# బంగారం ధరలు పరుగు

### రోజువారీగా వరుసగా పెరుగుదల

### ధర 86,240 రూపాయలకు చేరిక




న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ): బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి.జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.

# అక్రమిత కాశ్మీర్‌కు హమాస్

### అప్రమత్తం అయిన భారత్ నిఘా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ): ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అడుగుపెట్టబోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో భారత నిఘా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్ నేత ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేశారు. దీనిలో ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, సీనియర్ నాయకులు కూడా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దొమి ప్రసంగించనున్నట్లు కరపత్రాలు, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. అతడు కశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. జిహాదీ సంస్థలు తమ వాదనలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు దీనిని వాడుకోవచ్చు. మసూద్ అజర్ సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు సభకు హాజరుకావచ్చని చెబుతున్నారు. ఈ సమయంలో భారత హోం మంత్రి అమిత్ షా మంగళవారం జమ్మూకశ్మీర్‌పై హైలెవల్ మీటింగ్‌ను నిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులను, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటి అంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కశ్మీర్‌లో వాహన తనిఖీలను కూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గతేడాది ఆగస్టులో హమాస్ నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా దీనికి వేదికైంది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అతడు సన్నిహితుడు.

# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

### ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద

### ప్రహరీల కూల్చివేత

హైదరాబాద్,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ): కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com